



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 28-5-2025 పేజీలు: 8




# మళ్లీ కోవిడ్ కలకలం

- విశాఖలో అడుగుపెట్టిన మహమ్మారి
- ముగ్గురికి సోకిన వ్యాధి
- అప్రమత్తమైన వైద్య ఆరోగ్య శాఖ
- కేజీహెచ్‌లో ప్రత్యేక ఐసొలేషన్ వార్డు ఏర్పాటు
- 30 పడకలతో అందుబాటులో కోవిడ్ వైద్య సేవలు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

పోయిందనుకున్న మహమ్మారి మళ్లీ తిరిగొచ్చింది. రెండేళ్ల గ్యాప్ తరువాత ముందు దేశంలోకి అడుగుపెట్టింది. అక్కడి నుంచి విశాఖకు పాకింది. తాజాగా నగరానికి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్ అని నిర్ధారణైంది. అది జరిగిన రెండు రోజులకు మరో ఇద్దరికి అదే ఫలిత మొచ్చింది. దీంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ముందస్తు జాగ్రత్తల్లో నిమగ్నమైంది. మున్ముందు ఎటువంటి పరిస్థితులు తలెత్తిన ఎదుర్కొనేందుకు ఆక్సిజన్ నుంచి మందుల వరకు అన్నింటినీ సిద్ధం చేసింది.

### విశాఖలోనే తొలి కేసు

గత రెండు నెలలుగా సింగపూర్, హాంగ్‌కాంగ్, చైనాతో పాటుగా మరికొన్ని దేశాలను మళ్లీ వణికిస్తున్న కోవిడ్ మహమ్మారి దేశంలో కూడా పలువురికి పట్టి పడిస్తోంది. కేరళ మూడు వందలకు సమీపంలో కేసులు ఉండగా.. తమిళనాడు, మహారాష్ట్ర, ఢిల్లీలో పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలోనే తొలి కేసు నమోదైంది. మద్దిలపాలెం ప్రాంతానికి చెందిన మహిళకు వారం క్రితం కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణైంది. మొదట ఈ జ్వరాన్ని మలేరియా డెంగ్యూ అని భావించి నాలుగు రోజుల క్రితం వైద్య పరీక్షలు చేశారు. ఈ క్రమంలోనే ఆ శాంపిల్‌ను కేజీహెచ్‌లోని వైరాలజీ ల్యాబ్‌లో కూడా పరీక్షలు చేశారు. అక్కడ కరోనా పాజిటివ్ అని తెలిసింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆమెను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా.. ముందస్తు జాగ్రత్తగా వారం రోజుల పాటు హోమ్ ఐసొలేషన్‌లో ఉండాలని డాక్టర్లు సూచించారు. ఆమెతోపాటు కుటుంబసభ్యులకు ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేశారు. కోవిడ్ పాజిటివ్ కేస్ వచ్చిన చుట్టుపక్కల ప్రాంతాల్లో మూడు టీమ్‌లతో ఇంటింటికీ సర్వే నిర్వహించారు. ముందస్తు జాగ్రత్తగా ఆ ఇంటి చుట్టుపక్కల వారందరికీ నిర్ధారణ పరీక్షలు చేయాలని నిర్ణయించారు. 70 ఇళ్ల పరిధిలోని 200 మందికి సంబంధించిన ఆరోగ్య వివరాలు సేకరించారు. తాజాగా మరో ఇద్దరికి కూడా కరోనా సోకింది. దేశంలో విజృంభిస్తున్న కొత్త వేరియంట్ ఇప్పటి వరకు విదేశీ ప్రయాణం చేసిన వారికే సోకినట్లు భావించారు. కానీ విశాఖలో ముగ్గురు విదేశాల నుంచి రాలేదు. ఇక్కడే నివాసితులుగా ఉన్నారు. (తరువాయి 2వ పేజీలో)

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా

# యోగా దినోత్సవ ఏర్పాట్లు

## అధికారుల సమీక్షలో స్పెషల్ సీఎస్ కృష్ణబాబు



**విశాఖపట్నం, మే 27, మేజర్ న్యూస్:** విశాఖ వేదికగా జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా చేయాలని, చిన్నపాటి సమన్వయం లోపం కూడా తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) ఎం.టి. కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లు, క్షేత్రస్థాయి పరిస్థితుల పరిశీలన నిమిత్తం జిల్లాకు వచ్చిన ఆయన మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకొని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని సూచించారు. ప్రతి కంపార్ట్మెంట్ వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, మొబైల్ టాయిలెట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. వాలంటీర్ల సాయంతో (తరువాయి 2వ పేజీలో)

కేఎంఆర్ కాలేజ్ అక్రమాలపై

# విద్యార్థి సంఘాల నిరసనలు



**విశాఖపట్నం, మే 27, మేజర్ న్యూస్:** విశాఖపట్నం పీఎం పాలెంలో కేఎంఆర్ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం తారస్థాయికి చేరిందని, ఐదుగురు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిందని ఏబీవీపీ విశాఖ నగర శాఖ మండిపడింది. ఎంసెట్ పరీక్ష రాసి భవిష్యత్తుపై ఎన్నో కలలు కన్నా విద్యార్థుల ఆశయాల పై నీళ్లు చల్లి, వారి చదువులతో ఆటలాడుతున్న యాజమాన్యంపై ఆ కళాశాల దగ్గర తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దీనికి కారణమైన చర్యలు వారి పైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. లేనియెడల ఏబీవీపీ ఉద్యమ మార్గాన్ని ఎన్నుకుంటుందని హెచ్చరించింది.

### ఫేక్ హాల్ టికెట్లపై విచారణ జరపాలి: ఎఐఎస్ఎఫ్

ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ( ఏ.ఐ.ఎస్.ఎఫ్) విశాఖ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. వారు మాట్లాడితూ మధురవాడలో కే.ఏం.ఆర్ జూనియర్ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఐదుగురు విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని (తరువాయి 2వ పేజీలో)



# ఖాకీల సివిల్ దందా...!

- సిటీ పోలీస్ స్టేషన్లలో సివిల్ సెటిల్మెంట్లు
- స్టేషన్ ఎస్సైలదే జనరల్ అవతారం..!
- సెటిల్మెంట్లలో జనం జేబులను కొల్లగొడుతున్న వైనం
- భూ తగాదాలు, చీటింగ్ కేసుల్లో పోలీసులకు కాసుల వర్షం!
- సీపీ సెలవుతో మరింత రెచ్చిపోతున్న పోలీసులు!
- పోలీసు స్టేషన్‌లో నిఘా వర్గాలు ఫెయిల్యూర్!!

(మేజర్ న్యూస్, విశాఖ క్రైం)

విశాఖ నగర పోలీస్ స్టేషన్లు అవినీతికి అడ్డాగా మారాయి. స్టేషన్లలో సివిల్ కేసుల సెటిల్మెంట్ల దందాలు కొనసాగుతున్నాయి. ఆర్థిక లావాదేవీలు,ఆస్తుల తగాదాల్లో పోలీసుల చేతివాటం చూపిస్తూ జనం జేబులను కొల్లగొడుతున్నారు. స్టేషన్ సిఐ ల దగ్గర నుంచి ఎస్సైలు,స్టేషన్ రైటర్లతో పాటు కొంతమంది (తరువాయి 2వ పేజీలో)



(మొదటి పేజీ తరువాయి)

# కోవిడ్ కలకలం

దీని ప్రకారం నగరంలో కోవిడ్ బాధితులు ఎక్కువగానే ఉండే అవకాశాలు ఉన్నట్లు వైద్యాధికారులు భావిస్తున్నారు.

### నగరంలో విస్తృతంగా జ్వరాలు

నగరంలో జ్వర పీడితులు ఎక్కువగా ఉన్నారు. చాలా మంది జ్వరం, జలుబు, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలతో బాధపడుతున్నారు. వీరెవరూ కోవిడ్ పరీక్షలు చేయించుకోలేదు. దీంతో వీరిలో ఎంత మంది కోవిడ్ సోకిందన్న విషయం తెలిసే అవకాశం లేదు. అయితే ఈసారి వచ్చిన కొత్త వేరియంట్ ద్వారా జ్వరం, జలుబుతో పాటు నీరసం కూడా ప్రధాన లక్షణంగా వైద్యులు చెబుతున్నారు. దేశంలో కోవిడ్ సోకిన వారిలో నీరసం ఎక్కువగా ఉంటోందని గుర్తించారు. దీంతో జ్వరం, ఇతర లక్షణాలు వచ్చిన వారు తప్పకుండా మాస్కు ధరించాలని సూచిస్తున్నారు. అదృష్టవశాత్తు ఇప్పటి వరకు ఈ వేరియంట్ కారణంగా పెద్దగా మరణాలు లేవు. దేశంలో కేవలం ఇద్దరు మాత్రమే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. కేవలం సాధారణ మందులుతోనే బయటపడవచ్చని, దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.

### కేజీహెచ్‌లో ఐసొలేషన్ వార్డు

దేశవ్యాప్తంగా కేసులు పెరుగుతుండడం, విశాఖలో కూడా ముగ్గురికి కోవిడ్ సోకడంలో జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. కేజీహెచ్‌లో ప్రత్యేక ఐసొలేషన్ వార్డును ఏర్పాటు చేసింది. ఇందులో 30 పడకలను సిద్ధం చేసింది. అలాగే అత్యవసర సమయంలో వినియోగించేందుకు ఆక్సిజన్, ఇతర మందులను అందుబాటులో ఉంచింది. ప్రస్తుతం ఎవరూ ఆస్పత్రిలో చికిత్స పొందడం లేదు. హౌమ్ ఐసొలేషన్‌లోనే ఉంటూ చికిత్స పొందుతున్నారు. వీరి ఆరోగ్యం కూడా బాగానే ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రజలు మాత్రం అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, సభలు , సమావేశాలు, పార్టీలు, వంటి సామూహిక సమావేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# ఖాకీల సివిల్ దందా..!

కానిస్టేబుల్స్ సివిల్ కేసుల్లో తలదూర్చి అమాయకులైన పిర్యాదారులకు చుక్కలు చూపిస్తున్నారు. ప్రతి పిర్యాదుకు లంచాలు ముట్ట చెబితే గాని కేసుకు ఎఫ్.ఐ.ఆర్ కట్టని పరిస్థితి నెలకొంది.కేవలం రసీదులు ఇచ్చి పంపించేస్తున్నారు. ఆ తర్వాత ఇరు పార్టీలను స్టేషన్‌కు రప్పించి సెటిల్మెంట్లు చేస్తున్నారు. తమ దారికి రాకపోతే ఫిర్యాదు దారుల పైనే రివర్స్ గా తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టులు చేసి వారిని జైలు పాలు చేస్తున్నారు. ఈ సెటిల్మెంట్లు దందా నగరంలో అన్ని పోలీస్ స్టేషన్లకు వైరస్ లా పాతుకుపోయింది. భూమి,ఇళ్ల సరిహద్దు,ఆస్తుల తగాదాలు,ఆర్థికమైన విషయాల్లో ,కుటుంబం, భార్యాభర్తల గోడవల సివిల్ కేసుల్లో ఆయా పోలీస్ స్టేషన్ లో అధికారులు,సిబ్బంది కేసులు కట్టకుండా సివిల్ సెటిల్మెంట్లుకు దిగుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏ కేసుల్లో నిజమైన బాధితులకు న్యాయం చేయకుండా అన్యాయం చేస్తున్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి.

### సీపీ ఆదేశాలు భేఖాతార్..ఆ సబ్ డివిజన్ అంతా సివిల్ దందాయే.!

లంచాలకు అలవాటు పడ్డ పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనర్ హెచ్చరికలను భేఖాతార్ చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. సివిల్ కేసుల్లో అనవసరంగా తలదూరుస్తూ సివిల్ సెటిల్మెంట్లు కు దిగుతున్నారు.సివిల్ కేసుల్లోను, కోర్టు పరిధిలో ఉన్న వాటిలోను తలదూర్చరాదని కోర్టులు అనేక సార్లు పోలీస్ శాఖకు మొట్టికాయలు పెట్టినప్పటికి కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ పోలీస్ అధికారులు సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారు. కొన్ని పోలీస్ స్టేషన్ల లో రాజకీయ పరపతికి లొంగిన పోలీసులు రాజకీయ నాయకులు చెప్పే విధంగా నడుచుకుంటున్నారు. ప్రభుత్వ భూముల కబ్జాల వ్యవహారం లో క్రిమనల్ కేసులు నమోదు చేస్తున్నప్పటికీ ప్రవేటు భూముల విషయంలో క్రిమనల్ కేసులు నమోదు చేయకుండా ల్యాండ్ సెటిల్మెంట్లు చేస్తున్నారు. సుమారుగా అన్ని పోలీస్ స్టేషన్లలో అదే పరిస్థితి ఉందని ఆరోపణ. కమిషనరేట్ పరిధిలో మూడు ఒక సబ్ డివిజన్ లో ముడు పోలీస్ స్టేషన్లు సెటిల్మెంట్లకు అడ్డాగా మారిపోయి.అక్కడ ఎస్సై లే భూ తగాదాలు పరిష్కరించి నిబంధనలు కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బహిరంగ వస్తున్నాయి.నేరుగా ఒక కీలక స్టేషన్ ఎస్సై తన స్టేషన్ పై లంచాలు బ్యాంకు తెరిచేసారని విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. సివిల్ తగాదాల్లో తలదూర్చకూడదని అటు కోర్టులు,ఇటు పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ పోలీసుల తీరు మారడం లేదు. తనకు జరిగిన అన్యాయానికి సరైబ న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ గడప తొక్కుతున్న పిర్యాదుదారులకు చుక్కలు చూపిస్తున్నారు.తిరిగి పిర్యాదు దారుడి మీదే కేసులు నుమోదు చేసి అవతల పార్టీ కి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. డబ్బు ఎవరు ఎక్కువగా ముట్ట జెప్తే వారికే న్యాయం చేస్తామంటూ ఇరు పార్టీలకు హింట్లు ఇస్తున్నారు. అన్యాయానికి గురైన భాదితులు పేద,మధ్య తరగతి వారే ఎక్కువగా వుంటున్నారు.వీరిని బాధించే వారు మాత్రం సమాజంలో కొద్ధో గొప్పో పేరు తో పాటు ఆర్థికంగా సెటిలైన వారు ఉన్నారు. దీంతో సహజంగా డబ్బు ఎవరు ఎక్కువగా ఖర్చు పెడతారో వారి వైపే పోలీసులు అనుకూలంగా ఉండటం జరుగుతుంది. ప్రస్తుతం నగర శివారు ప్రాంతాల్లో ఉన్న ఆయా పోలీస్ స్టేషన్లలో ఇదే పరిస్థితి ఉంది. ఇరుపార్టీలను పిలిచి మీకు న్యాయం చేస్తామని వేర్వేరుగా వారికి చెప్పడం. ఇరుపార్టీల వద్ద కమిషన్ పేరిట తమ డిమాండ్ మేరకు కొంత నగదు దోచేయడం జరుగుతుంది. అయితే నగరంలో కూడా కొన్ని పోలీస్ స్టేషన్లలో ఇదే పరిస్థితి ఉంది.నగర శివారు ప్రాంతాల్లో అయితే మరీ ఎక్కువగా వుంది. పోలీసుల తీరు తో విసుగు చెందిన సదరు భాదితులు పోలీస్ స్టేషన్ కు ఎందుకు వచ్చాంరా దేవుడా అంటూ తలపట్టుకుంటున్నారు. సిఐ లు,ఎస్సై లు, స్టేషన్ రైటర్ లు,కానిస్టేబుళ్లు ఇలా ఎవరి పరిధిలో వారు తమకు దొరికింది దోచుకెళ్తున్నారు. అవినీతికి పాల్పడుతున్న పోలీస్ స్టేషన్ల పై గతంలో ఏసిబి వరుస దాడులు చేసి వారి పై కేసులు నమోదు చేసేది.కానీ ఇప్పుడు ఆ దాడులు కూడా ఆగిపోయాయి.ఇలాంటి వ్యవహారాల్లో ప్రజాప్రతినిధులు తలదూర్చుడం వలన భాదితులే ఎక్కువగా నష్టపోతున్నారు. అన్యాయానికి పాల్పడే వారిని ఈ నేతలు వెనుకేసుకొస్తూ ప్రజల్లో వారి పట్ల ఉన్న అభిమానాన్ని దూరం చేసుకుంటున్నారు. ప్రజలను బాధించే పెద్ద మనుషులకు వత్తాసు పలుకుతూ తమ విలువను తామే పోగొట్టుకుంటున్నారు. గతంలో ఇలాంటి సివిల్ తగాదాల్లో తలదూర్చి అక్షింతలు వేయించుకున్న పోలీస్ అధికారులు ఇప్పటికి కూడా అదే తీరును వ్యవహరిస్తున్నారు. ఎక్కువగా కుటుంబ తగాదాలు,ఆర్థిక పరమైన తగాదాలు,భూ తగాదాలు ఈ ప్రాంతాల్లో ఉంటాయి. పోలీస్ స్టేషన్లకు కూడా ఈ కేసులే ఎక్కువగా వస్తుంటాయి. కాసులొచ్చే కేసులు కావడంతో పోలీసులు చాన్నాళ్ల వరకు ఇరుపార్టీలను స్టేషన్ చుట్టూ తిప్పించుకుంటారని బాధితులు చెబుతున్నారు!! తర్వాత ఒకరికి తెలీకుండా ఒకరికి ఈ కేసు మీకు అనుకూలంగా వుంది.కావాలిసిన వారికి తగినట్లు చేతులు తడిపితే ఇక చూసుకొనవసరం లేదు. అంటూ అవతల పార్టీ కొసం నెగిటివ్ గా చెప్పి వీరికే తాము అనుకూలంగా ఉన్నట్లు చెబుతుంటారు. ఇలా ఇరు పార్టీల వద్ద ఇదే విషయాన్ని చెప్పి తాము డిమాండ్ చేసిన మొత్తాన్ని వారిద్దరి నుంచి గుంజుకుంటారు. ఇదిలావుండగా శివారు ప్రాంతాల్లో రాజకీయ నేతలు తమ పట్టు కోసం తమకు అనుకూలంగా పని చేసే పోలీస్ అధికారులను తమ ప్రాంతాలకు బదిలీ చేయించుకుంటున్నారు. ఎమ్మెల్యే,మంత్రి స్థాయి వ్యక్తులే పోలీస్ బదిలీల్లో చొరవ చూపిస్తున్నారు. ఆ స్థాయి వ్యక్తుల అండదండలు ఉండటం తో ఇక పోలీసులు కూడా ఎవరికి భయపడటం లేదు. తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పోలీస్ స్టేషన్లను అవినీతికి అడ్డాగా మార్చేస్తున్నారు. అయితే ఇక్కడ గతంలో పని చేసిన పోలీస్ కమిషనర్లు అవినీతికి పాల్పడే పోలీస్ అధికారులు పై కొరడా ఝుళిపించారు. స్టేషన్ కు వచ్చే వారిని భయపెట్టి,వారి నుచి అడ్డంగా సొమ్ములు దోచేస్తున్న సదరు పోలీస్ లపై చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. ఇప్పుడు ఆ స్థాయి సెటిల్మెంట్లు ఆయా పోలీస్ స్టేషన్లలో జరుగుతుండటం పై జనం పోలీస్ శాఖ పై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.బాధితులకు పోలీస్ స్టేషన్ లో సరైన న్యాయం జరగడం లేదని వాపోతున్నారు. భాదితులు పైనే పోలీసులు తిరిగి కేసులు పెట్టె పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శివారు పోలీస్ స్టేషన్ లలో పెరిగిపోతున్న లంచ గొండితనం వలన భాదితులకు సరైన న్యాయం మాత్రం జరగడం లేదు.స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేయాలంటేనే భయపడుతున్నారు. పోలీసుల తీరు పై అక్కడి ప్రజలు అసహనం గా వున్నారు.కోర్టు ఆదేశాలను భేఖాతరు చేస్తూ సివిల్ కేసుల్లో తలదూరుస్తున్న పోలీస్ అధికారుల పై చట్టపర చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# యోగా దినోత్సవ ఏర్పాట్లు

కంపార్ట్మెంట్ లోపలికి వచ్చే వారిని సాంకతిక పరికరాలను ఉపయోగించి లెక్కించాలని, దానికి ముందుగా ప్రతి ఒక్కరికీ క్యూఆర్ కోడ్లను అందజేయాలని సూచించారు. కంపార్ట్మెంట్ వద్ద స్రెచర్, మెడికల్ కిట్లను ఉంచాలని, ప్రతి రెండు, మూడు కంపార్ట్మెంట్లకు ఒకటి చొప్పున వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అంబులెన్సును అందుబాటులో ఉంచాలని సూచించారు. బారికేడింగ్, లైటింగ్ ఇతర ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. దీనికి ముందు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీర పాండియన్, ఆయూష్ డైరెక్టర్ దినేశ్ కుమార్ లతో కలిసి ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు కార్యక్రమం జరిగే వివిధ ప్రాంతాలను పరిశీలించారు.

### 19న ఫుల్ డ్రెస్ రిహార్సల్

జూన్ 19వ తేదీన ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు కృష్ణబాబు సూచించారు. పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన అన్ని వర్గాల భాగస్వాములతో ఆ రోజు కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. ప్రధాన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాల్లో ప్రతి రోజూ ఒక గంట యోగా ప్రాక్టీస్ చేయించాలని అధికారులను ఆదేశించారు. వైద్య విద్యార్థులను, నర్సింగ్ కళాశాల విద్యార్థులను, ఆయా శాఖలు, సంస్థల నుంచి ఉద్యోగులు, కార్మికులతో పాటు కుటుంబ సభ్యులను కూడా 21న జరిగే ప్రధాన కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. కార్యక్రమంలో డీఐజీ గోపీనాథ్ జెట్టీ, డీసీపీ అజిత, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలీ ఆర్డీవో సంగీత్ మాధుర్ ఇతర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల నిరసనలు

తెలిపారు. ఫీజు చెల్లించినప్పటికీ విద్యార్థులకు ఫేక్ హాల్ టికెట్స్ ఇవ్వడం జరిగిందని ఈ అంశంపై జిల్లా ఇంటర్ బోర్డు రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ( ఆర్ ఐ ఓ) సమగ్ర విచారణ జరిపి సంబంధిత కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే యాజమాన్యం కారణంగా నష్టపోయిన ఐదుగురు(కావ్య శ్రీ, లాలం భాగ్యశ్రీ, భూలక్ష్మి, సాయి స్వాతిక్, జ్యోత్స్న ) విద్యార్థులకు వారు చెల్లించిన ట్యూషన్ ఫీజు మొత్తం తిరిగి ఇప్పించి వారికి న్యాయం చెయ్యాలని కోరారు.అలాగే జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు కేవలం జూనియర్ కళాశాల గుర్తింపు తెచ్చుకుని ఇదే కళాశాలలో నీట్, జేఈఈ మెయిన్స్, ఎంసెట్, తదితరు పేర్లు చెప్పి లక్షల రూపాయలు తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారని కళాశాల గుర్తింపుతో కోచింగ్ సెంటర్లు నడిపిస్తున్నారని తెలిపారు.కొన్ని కళాశాలలో ఫైర్ సేఫ్టీ, పార్కింగ్, ప్లే గ్రౌండ్, విద్యార్థులకు సరిపడా వాష్ రూమ్స్, వెంటిలేషన్ లేకపోవడం ,విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, ఇలా మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో లేనటువంటి భవనాలలో కళాశాలలు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారుల పూర్తి నిర్లక్ష్యం కారణంగానే ఎటువంటి గుర్తింపు లేకుండా కళాశాలలో ఒక వ్యాపారం మాదిరిగా కోచింగ్ సెంటర్లు నడిపిస్తున్నారని వీటి పై ఇప్పటికైనా జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ జరిపి సంబంధిత కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులకు అండగా సంబంధిత కళాశాలల వద్ద ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# 20 మందికి కారుణ్య నియామకాలు



**విశాఖపట్నం, మే 27, మేజర్ న్యూస్:** వివిధ శాఖల పరిధిలో పని చేసేందుకు కారుణ్య నియామకాల కింద మరొక 20 మందికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందేశారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వీసీ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి బి హెచ్ భవానీ శంకర్ తో కలిసి జూనియర్ అసిస్టెంట్లుగా, కార్యాలయ సహాయకులుగా నియమితులైన వారికి కలెక్టర్ సంబంధిత పత్రాలను అందజేశారు. బాధ్యతగా వ్యవహరించాలని, క్రమశిక్షణతో ఉండి విధుల పట్ల అంకితభావం ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వరరావు, ఎ.సెక్షన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.ల్యే చైర్పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు మత్స్యకార నాయకులు , దక్షిణ నియోజకవర్గానికి సంబంధించిన కూటమి నేతలు, ఫిషింగ్ హార్బర్ మరబోటు సంఘాల నేతలు అప్పారావు , లక్ష్మణ రావు , వీర్రాజు , నరసింహ రావు , బాలాజీ , ధన రాజు , చిన్న , దాసు , కామేశ్వర రావు తోపాటు ఫిషేరేష్ జే డి లక్ష్మణరావు , ఎఫ్ డి ఆషా జ్యోతి, జీవీఎంసీ డి ఈ వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.




## డీ ఎల్ పురంలో ఆకట్టుకున్న పోటీలు



**నక్కపల్లి, మే 27, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలం డిఎల్ పురం గ్రామంలో శనివారం సాయంత్రం జడ్పీ హైస్కూల్ ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పిల్లలకు మహిళలకు యోగా పోటీలు నిర్వహించారు. వేంపాడు ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ కె రఘు పర్యవేక్షణలో, ఆయుష్ యోగా శిక్షకులు డిఎన్వి సాయి, రాంబాబు, తెలుగు పండిట్ ఆచార్యులు పోటీలు నిర్వహించారు . సెక్రటరీ వీ నర్సింగరావు,ఎంపీటీసీ సభ్యుడు కె.కనకారావు, బుద్ధరాజు దశరధరాజు, సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కన్జర్వేటివ్ రక్షిత ప్రాంతంగా కొండకర్ల ఆవ

### • జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, మే 27, మేజర్‌న్యూస్:** కొండకర్ల ఆవను వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 క్రింద కన్జర్వేటివ్ రిజర్వ్ గా ప్రకటించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ అంశంపై మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అటవీ,పంచాయితీ, ఇరిగేషన్, ఫిషరీస్, టూరిజం శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండకర్ల ఆవ సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించాలని, ఆవ గట్లు పటిష్టం చేయాలని చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మురుగునీరు ఆవలో కలవకుండా చర్యలు చేపట్టాలని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చెత్తను ఆవలో వేయకుండా నియంత్రించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. రిసార్ట్స్ నిర్మాణం, రీక్రియేషన్, బోటింగ్ వంటి పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రభుత్వ మరియు టూరిజం భూమి ఎంత ఉందనేది నిర్ణయించాలని టూరిజం అధికారులను ఆదేశించారు.

జెట్టి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మత్స్యకారులకు ఫిషింగ్ మరియు టూరిజం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని మత్స్య శాఖ అధికారులకు తెలిపారు.

భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల ద్వారా కొండకర్ల ఆవకు ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులకు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, ఇన్చార్జి టూరిజం అధికారి ఎస్. డి.సి కె.మనోరమ, జిల్లా మత్స్య శాఖ అధికారి ప్రసాద్, అటవీ శాఖ అధికారులు ఎం సామ్యూల్, జి. లక్ష్మణ్, సునీల్ కుమార్, జ్యోతిర్మయి, ఇరిగేషన్ అధికారులు వి. బాల, సూర్యం, సాయి, ప్రశాంతి పాల్గొన్నారు.

## శ్రీ పైడితల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు

**మునగపాక, మే 28, మేజర్‌న్యూస్:** మండలంలోఅరబుపాలెం గ్రామంలో వెలిసినటువంటి శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ దర్శించుకున్నారు, అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకములు, నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు, ఎమ్మెల్యే సుందరపును ఘనంగా సత్కరించారు, గ్రామాలలో అమ్మవారి పండగలు ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారుఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు టెక్కలి పరుశురాం, ఆలయ నిర్వహకులు తుట్ట వెంకట అప్పారావు, తుట్ట పైడికొండ, కాళ్ళ చంద్రమోహన్, మొల్లేటి ఆనంద్ , కొయిలాడ గంగాధర్,ఎల్లపు సంతోష్, పోలార్పు దుర్గారావు కాకి రమణబాబు, వీర మహిళ సరోజినీ, సరస్వతి,సూరిశెట్టి అప్పలనాయుడు గ్రామ టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు, శెట్టి బలిజి యువకులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బాల్య స్నేహితులు మృతి

- పెదపాడు గ్రామంలో విషాదఛాయలు

- ట్రాక్టర్ రూపంలో మృత్యువు ఇద్దరూ యువకులను తీసుకెళ్లి పోయింది




**అచ్చుతాపురం, మే 27, మేజర్‌న్యూస్:** మండలంలో స్నేహితులు మృతి చెందారు దీంతో పెదపాడు గ్రామంలో విషాదఛాయలు అల్లుకున్నాయి అందొచ్చిన కొడుకులును చూసి తల్లిదండ్రులు పడిన ఆనం దాన్ని ఆవిరి చేసింది రోడ్డు ప్రమాదం రూపంలో స్నేహితులను మృత్యువు చిదిమేసింది అందుకనే వారే అందని తీరాలకు చేరి ఆ కుటుంబాలను లోక సముద్రంలో నెట్టింది అచ్చుతాపురం పోలీసులు అందించిన వివరాల ప్రకారం అచ్చుతాపురం మండలంలో పెదపాడు పెద పాడుకు చెందిన రాయి గణేష్ 25 జనపరెడ్డి సంజీవ్ 21 బాల్యం నుంచి స్నేహితులు వీరు తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు ఒక్క గన్న కుమారులను అల్లరి ముద్దుగా పెంచారు రాయి గణేష్ అచ్యుతాపురం సజ్జలోనే టెర్ర తయారీ పరిశ్రమలో సంజీవ్ మరో ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ కుటుంబాలకు అండగా ఉన్నారు కుమారులు అందచారని ఆ కుటుంబాలు సంతోష పడుతున్న సమయంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వీరిద్దరిని బలి తీసింది సొంత గ్రామం అయినా పెదపాడు కు ద్విచక్ర వాహనంపై వస్తున్న పేరుని పెదపాడులో ట్రాక్టర్ ఢీకొంది ఈ ప్రమాదంలో వీరు తీవ్రంగా గాయాలయ్యారు స్థానికులు స్నేహితులు వెంటనే అనకాపల్లి ఆసుపత్రికి తరలించగా ప్రయోజనం లేకపోయింది రాన, ఎం గణేష్ తల్లిదండ్రులు , నాయుడు లక్ష్మి ఎం పనులు చేస్తే ఎం వీరికి గణేష్ తో గణేష్ తో పాటు కుమార్తె ఉన్నది ఆమె దుస్తులు కంపెనీలో విధులు నిర్వహిస్తుంది జనపరెడ్డి సంజీవ్ తల్లిదండ్రులు సత్యారావు వరలక్ష్మి గ్రామంలోని వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తుంటారు వీరికి సంజీవ్ ఒక్కడే కుమారుడు వృద్ధాశ్రమంలో ఆదుకునే కుమారుడు అందినంత దూరాలకు వెళ్లిపోవడంతో ఎవరికోసం బతుకు బ్రతకాలంట పడుతున్న రోజులలో గ్రామస్తులను కన్నీరు మునిగి చేశాయి. వీరు మృతితో పెదపాడు లో విషాద సాయిలు చోటుచేసుకున్నాయి శిర అస్త్రం ధరించి ఉంటే గాయాలతో ఇద్దరు ప్రాణాలతో బయటపడే వారిని లేకనే తలలకు బలమైన గాయాలతో ఇద్దరు మరణించారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# ప్రతి రోజు యోగా చేద్దాం ఆరోగ్యంగా జీవిద్దాం

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**పరవాడ, మే 27, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ కోరారు. జూన్ 21 న 11 వ అంతర్జాతీయ దినోత్సవం యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం పర్యాటక ప్రాంతమైన ముత్యాలమ్మ పాలెం తీరం వద్ద ఉదయం 6.45 గంటల నుండి 8.30 గంటల వరకు టూరిజం డెస్టినేషన్ కింద వెయ్యి మంది యోగా అబ్యాసకులతో యోగాసనాల కార్యక్రమన్ని నిర్వహించారు. శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొని యోగా ఆసనాలు వేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఇప్పటికే జిల్లాలో 25 మంది యోగా గురువులతో 100 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ 100 మంది మాస్టర్ ట్రైనర్లు తో ఈ రోజు 4500 మంది సచివాలయం సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని. ఆ సచివాలయం సిబ్బంది ప్రతి గ్రామానికి వెళ్లి రోజుకు 50 మందికి చొప్పున 5 రోజులు క్రమం తప్పకుండ రోజుకు ఒక యోగసనం వేసేలా అబ్యాసకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన ముత్యాలమ్మ పాలెం బీచ్ లో ఈ కార్యక్రమన్ని నిర్వహించినందుకు కలెక్టర్ గారికి అభినందనలు. జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం మన విశాఖపట్నం లో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి రోజు ఉదయం ఒక గంట యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుండి ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఇప్పుడున్న బిజీ షెడ్యూల్ లో ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టడం లేదన్నారు. అందువల్ల చిన్న వయసులోనే మధుమేహం, దృష్టి లోపం వస్తున్నాయని, దీని వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతోందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ యోగా చేయడం వల్ల రోజంతా ఎంతో ఉత్సాహంగా ఉంటారని, అలసట ఉండబోదని ఉద్బోదించారుఈ కార్యక్రమం లో జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి కె మనోరమ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి అనిత, మండల ప్రత్యేక అధికారి సోరోజినీ, సర్పంచ్ సుజాత, ఎంపీడీఓ బి రమేష్ నాయుడు, తహసీల్దార్ అంబేద్కర్, పరవాడ, సబ్బవరం, పెందుర్తి మండలాలకు చెందిన అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి



**అచ్యుతాపురం, మే 27 మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం సెజ్ పరిధిలో ఉన్న మైతాన్ కంపెనీ వద్ద ఏప్రిల్ 23న జరిగిన రోడ్డు ప్రమాదంలో పూడిమడక గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన సత్తాడ లోహిత్ కుమార్(16) తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఈరోజు విశాఖలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందాడు. తల్లిదండ్రులు అప్పలరాజు వెంకటి తో పాటు బీటెక్ చదివే అన్నయ్య నిశ్వంత్ కుమార్ ఉన్నారు.మృతుని కుటుంబ సభ్యులు భోరున విలపిస్తున్నారు. ఇదే ప్రమాదంలో ఇప్పటికే పూడిమడకకు చెందిన ఈరిగల వివేక్ మృతి చెందిన విషయం విధేయతమే.

## మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి,మే 27, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులతో కలిసి ప్రతియేటా పండుగలా జరుపుకునే మహానాడు కార్యక్రమం మంగళవారం కడపలో ఘనంగా ప్రారంభమైంది. బొబ్బిలి నియోజకవర్గం గౌరవ ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే.రంగారావు (బేబీ నాయన), మాజీ ఎమ్మెల్యే మరియు బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు పాల్గొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అలాగే, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ మరియు పలువురు పార్టీ ప్రముఖులను కలవడం జరిగింది. అలాగే ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి ఎమ్మెల్యే బేబీనాయనని ఆప్యాయంగా పలకరించి కొంతసేపు ముచ్చటించారు. ఎమ్మెల్యే బేబినాయన తో పాటు మాజీ మార్కెటింగ్ చైర్మన్ పువ్వుల శ్రీనివాసరావు, ఎం బూర్జువలస సర్పంచ్ ఈశ్వరరావు, టిడిపి అధికార ప్రతినిధి అల్లాడ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## గోతును పూడ్చిన ఏఐఎస్ఎఫ్ నాయకులు




**బొబ్బిలి, మే 27: మేజర్ న్యూస్:** ఎప్పటినుంచో ప్రమాదకరం గా ఉన్న రోడ్డును మానవత్వంతో ఏఐఎస్ఎఫ్ నాయకులు గొంతులను పూడ్చడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.రవికుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ రహదారి మార్గం ఎంతో ప్రమాదకరంగా ఉందన్నారు.అలాగే బొబ్బిలికి ఆనుకొని వున్న ఫ్లైఓవర్ మీద ప్రమాదకరమైన గోతులు ఉన్నాయన్నారు.అలాంటి గోతులు ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉందన్నారు.ఈ మధ్యకాలంలోనే ఫ్లైఓవర్ మీద అనేకమంది ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. రోడ్లు బాగుంటే ప్రమాదాలను నివారణ చేసే అవకాశం ఉందని అన్నారు.కానీ ఇంతవరకు పూర్తిస్థాయిలో రోడ్లకు మరమ్మత్తులు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యం పూర్తిగా కనిపిస్తుంది అన్నారు.కావున తక్షణమే రోడ్లు పూర్తయ్యే విధంగా బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన చొరవ తీసుకొని ప్రజలు ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చరణ్ మరియు చిన్న రావు పాల్గున్నారు.

### రాజుపేట గ్రామంలో పిడుగు పడి

## రెండు ఎద్దులు మృతి



**బొబ్బిలి, మే 27, మేజర్ న్యూస్:** సాగు చేస్తున్న పొలం దున్నటానికి రైతు బంగా రు నాయుడు పొలానికి వెళ్లి దున్నుతుండగా అనుకో కుండా పిడుగు పడడాన్ని గమనించి పరు గులెత్తాడు. కానీ దుర దృష్టవశాత్తు పిడుగు రెండు మూగజీవాలపై పడి మృతి చెందడం చాలా బాధాకరం. జరిగిన సంఘటనపై ప్రభుత్వం ఆలోచించి తమకు న్యాయం చేయాలని రైతు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

### కిశోరివికాసం-2 కార్యక్రమంలో

## సైబర్ క్రైమ్‌పై అవగాహన



**బాడంగి, మే 27, మేజర్ న్యూస్:** మండలం లోని ఎరుకుల పాకల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలికలకు మంగళ వారం కిశోరివికాసం-2 కార్యక్రమంలో భాగంగా, ఎనిమిదవ సెషన్‌ను సైబర్ క్రైమ్ పై సిడిపిఓ కే రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె ఆధునిక సాంకేతికతలో ఎదురయ్యే సైబర్ మోసాలు, వాటి నుంచి రక్షణ పొందే మార్గాలు, ఇంటర్నెట్ వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి అంశాలపై దృశ్యాలు నెట్లో చూపించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**నెల్లిమర్ల, మే 27, మేజర్ న్యూస్:** మండలంలోని అలుగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు మంగళవారం సందడి చేశారు. 2004-05 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తాము విద్యనభ్యసించిన తరగతి గదులను, ప్రాంగణాన్ని తనివితీరా చూసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు నూతన వస్త్రాలు అందజేసి, ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు, వ్యాయామ ఉపాధ్యాయులు జగదీష్, డ్రాయింగ్ ఉపాధ్యాయులు చక్రపాణి, కృష్ణ, బాలాజీ, పోతినాయుడు, రాంబాబు, సబ్ స్టాఫ్ పైడితల్లి, అప్పారావు పాల్గొన్నారు.




## నిత్యజీవితంలో యోగా భాగం కావాలి: ఎంపీడీవో



**బాడంగి, మే 27, మేజర్ న్యూస్:** ప్రతి వ్యక్తి యొక్క నిత్య జీవితంలో యోగ ఒక భాగం కావాలని దీని వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్లో యోగాంధ్రలో భాగంగా యోగాసనాలను వేసి బాడంగి మెయిన్ రోడ్డు మీది గా 1500 మంది కు పైగా మండలంలోని వివిధ డిపార్ట్మెంట్ల కు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు ముఖ్యంగా యువతి యువకులు సైతం అధిక సంఖ్యలో పాల్గొని యోగ పై ప్రజలందరి కు అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో యోగా ప్రధానమైనది అన్నారు ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ఉల్లాసం, ప్రశాంతత, ఆరోగ్యం లభిస్తాయని ఆయన అన్నారు నేటి లాగా జూన్ 21వ తేదీ వరకు ప్రజలంతా స్వచ్ఛందంగా యోగాలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు ప్రతిరోజు యోగాసనాలు వేయడం వలన దీర్ఘకాలిక రోగాలకు చెక్ పెట్టడమే కాకుండా మానవ దేహం పరిపూర్ణమైన ఆరోగ్యంతో ఉంటుందని ఆయన అన్నారు యోగా వలన అనేక రోగాలను నియంత్రణలో ఉంచుకోవడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని ప్రతిరోజు ప్రతి ఒక్కరూ కనీసం ఒక గంట పాటు యోగాసనాలు వేస్తే వారి దేహం వజ్ర దేహం అవుతుందని రోగాలు దరిదాపున చేరవని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు తాసిల్దార్ కె. సుధాకర్ ఎస్సై జె. తారకేశ్వరరావు జడ్పిటిసి, రామారావు, ఎంపీపీ, భోగి గౌరీ వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు, సిడిపిఓ కె. రాజ్యలక్ష్మి, బాడంగి ఎంపిటిసి సర్పంచులు కండి రమేష్, దేవరపల్లి శ్రీనివాసరావు,యోగా శిక్షకులు కె. రమేష్, ఎల్ రోహిణి, అంగన్వాడి వర్కర్స్ సూపర్వైజర్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు మండల సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఉమాదేవి అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## యస్‌జిటీలకు మాన్యువల్ కౌన్సెలింగ్: ఎమ్మెల్సీ గాదె



**మెరకముడిదాం మే 27 మేజర్ న్యూస్:** యస్ జి టీ లకు మాన్యువల్ పద్ధతి లోనే కౌన్సెలింగ్ జరుగుతోందని ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ గాదె. శ్రీనివాసలు నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం బాబా మెట్టలో గల తన స్వగృహం లో తనను కలిసిన పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆల్తి. రాంబాబుతో ఎమ్మెల్సీ మాట్లాడుతూ బదిలీల విషయము లో ఉపాధ్యాయులు ఎవ్వరూ అనుమానం పడవద్దని మాన్యువల్ పద్ధతి లోనే బదిలీలు ప్రక్రియ ఉంటుందని ఘంటా పదంగా తెలియజేశారు. రాంబాబు యస్ జి టీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్సీ గాదె.శ్రీనివాసులు నాయుడు కు వివరించగా ఆయన పైవిధంగా స్పందించారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల తాను ఎల్లప్పుడూ, భాధ్యత తోనే ఉంటానని రాంబాబు అడిగిన ఒక ప్రశ్నకు ఎమ్మెల్సీ గాదె బదులిచ్చారు. ఈ కార్య క్రమంలో మండల పి ఆర్ టి యు సంఘ నాయకులు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారికి మజ్జి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు



**విజయనగరం టౌన్, మే 27, మేజర్ న్యూస్:** విజయనగరం లోని తన స్వగ్రామమైన ధర్మపురి నందు వెలసిన శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారిని ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం వై.యస్.ఆర్.సీ.పి సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను), సతీమణి మజ్జి పుష్పాంజలి, అల్లుడు ప్రదీప్ నాయుడు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ), పాల్గొని అమ్మ వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రములు పసుపు కుంకుమలు అమ్మవారికి సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి అని కోరుకున్నామన్నారు. ధర్మపురి ఆలయం అభివృద్ధి జరుగుతుందని, అవసరమైన పక్షంలో ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు.




## ఎమ్మెల్యే శిరీషకు కడపలో ఘన స్వాగతం



**పలాస, మే 27,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జర్మనీ విభాగం ఈ నెల 24న 'ఫ్రాంక్ ఫర్ట్' లో నిర్వహించిన మినీ మహానాడులో పలాస నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష, తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు.తమ యూరప్ పర్యటనను ముగించుకుని తెలుగుదేశం పార్టీ మహానాడులో పాల్గొనేందుకు కడప విమానాశ్రయానికి మంగళవారం చేరుకున్న వారికి పలాస నియోజకవర్గం నాయకులు,టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.జర్మనీలో విజయవంతంగా మినీ మహానాడు ముగిసిన నేపథ్యంలో స్వదేశానికి వారు చేరుకున్నారు.ఏపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ వజ్జ బాబురావు,పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్,టిడిపి నాయకులు జీకే నాయుడు,తమ్మినేని గంగారాం,సప్ప నవీన్,కొండే నరసింహులు తదితరులు వారికి స్వాగతం పలికారు.

## బదిలీల సమస్యలపై యుటిఎఫ్ డీఈఓకు వినతి...



**నరసన్నపేట, మే 27, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ బదిలీల్లో జరుగుతున్న నష్టాలను సరిచేయాలని, సమస్యలను పరిష్కరించాలని, బదిలీలు ప్రమోషన్ లో ఎటువంటి నియమాలు పాటిస్తున్నారో ఉపాధ్యాయ సంఘాలకు తెలియజేయాలని, పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డీఈవో తిరుమల చైతన్యకు యుటిఎఫ్ నాయకులు అందజేశారు. ఉపాధ్యాయ బదిలీ సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య ని మరియు ఉప విద్యాశాఖ అధికారిని ఆర్ విజయకుమారి ని యుటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ పక్షాన కలిసి కింది సమస్యలు పరిష్కారం కొరకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. 1 గ్రేడు 2హెచ్‌ఎం ప్రమోషన్ లో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ఒక్క పోస్ట్ కూడా లేదు ఎదక్వసి ప్రాప్తికి 15% ఉన్నారు అంటున్నారు. టోటల్ హెచ్ ఎం పోస్టు ఎన్ని అందులో ఎస్సీ ఎస్టీ ఎంతమంది ఉన్నారు ఓపెన్ లో ఎంతమంది వచ్చారు తదిత వివరాలు అందించి ఆ తర్వాత మాత్రమే ప్రమోషన్ ఇవ్వాలని డిఈఓ ని కోరడమైనది 2 610 లో వచ్చిన ఉపాధ్యాయులకు ఇంతకుముందు వలె సీనియారిటీలో వాళ్ళు మార్కులు ప్రాతిపదికన సీనియారిటీ రక్షణ కల్పించాలని 3 PHC వారికి స్టేటస్కో ఉన్నందువలన ఆ పాఠశాలలో ఏ పోస్ట్ ని కదపకుండా ప్రాథమికోన్నత పాఠశాలలు బలోపేతం చేయాలని కోరారు 4 ప్రభుత్వం ఈ మధ్యన సంఘాలతో చేసిన చర్చలలో 120 రోలు దాటిన పాఠశాలలకు వన్ ప్లస్ ఫైవ్ పోస్టులు కేటాయిస్తూ ఆపై ప్రతి 30 మందికి ఒక పోస్ట్ కేటాయించాలని కోరారు ఉదాహరణ కు పలాస మండలం ఉదయపురం మందస బీసీ సంతబొమ్మాలి సింగపురం ఉదయపురం కంచిలి లాంటి పాఠశాలలు ఇంకా చాలా వరకు ఉన్నాయని వాటిల్లో పోస్టులు కేటాయించాలని కోరడమైనది డీఈఓ వెంటనే స్పందిస్తూ ఏఎస్ఓ కు ఫోన్ చేసి దాన్ని సరిచేయాలని సూచించడం అయినది డీఈవో గారిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు లండ బాబురావు ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి కోశాధికారి బి రవికుమార్ జిల్లా కార్యదర్శి అన్నాజీ బి సుభాష్ బాబు పి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడపరాదు



**పోలాకి, మే 27, మేజర్ న్యూస్:** పోలాకి లో డోల జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్లతో పోలాకి ఎస్సై రంజిత్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడపకూడదు అని, జాగ్రత్త వాహనం నడపాలని, అన్ని డాక్యుమెంట్లు ఉండాలని తెలిపారు. అలాగే సురక్ష క్యూఆర్ కోడ్ ఆటో కచ్చితంగా ఉండాలి అని చెప్పారు. మొత్తం 60 ఆటో లకు క్యూఆర్ కోడ్ లు అతికించడం జరిగింది పోలాకి ఎస్సై రంజిత్ అన్నారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణ

**- ప్రభుత్వఆస్తిని కాపాడాలని మీకోసంలో రెండో విడత వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు**

శ్రీకాకుళం, మే 27, మేజర్‌న్యూస్: శ్రీకూర్మం పంచాయితీ బస్ స్టాండు మొయన్ రోడ్ వద్ద గలదు. తిరుమల పెద్దెంటి అప్పలచార్యులు (కిష్టప్ప) 1963-64 సం?లలో సర్పంచ్ గా ఉంటూ స్థలాన్ని కొనుగోలు చేసి, శ్రీకూర్మం ప్రజల సౌకర్యం కోసం అలోచించి బస్ స్టాండ్ నిమిత్తం ఆ స్థలాన్ని పంచాయితీకి అందజేశారని గ్రామస్థులు మంగళవారం అన్నారు. ప్రస్తుతం ఆ స్థలాన్ని గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు దురాక్రమణచేసి ప్రభుత్వ స్థలానికి గండికొట్టారు. ఈ స్థలం శ్రీకూర్మం గ్రామం రెవెన్యూ రికార్డులలో గ్రామ కంఠం భూమిగా నమోదైయున్నదని, ప్రస్తుతం ఆక్రమణచేసి ప్రహరి గోడ కట్టి, కొంత స్థలాన్ని, బోయిన తులసీ రావుకి విక్రయించగ డాభా నిర్మాణం దౌర్జన్యంగా చేసియున్నారు. సదరు స్థలంను రూ? 5 కోట్ల రూపాయిలు కాగా, ఖబ్జాచేసి ఆక్రమించి ప్రభుత్వాన్ని, గ్రామ ప్రజలను మోసంచేస్తున్నారు. ప్రస్తుతం మరలా అక్రమ నిర్మాణం చేపడుతున్నారని, అడిగితే పంచాయతీ ఈవో ఈశ్వరమ్మ మాకు అనుకూలంగా నిర్మాణ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఈవో ఈశ్వరమ్మ ను కలసి అడుగుదామంటే రెండు నెలల సెలవులో ఉన్నారని అధికారులు చెప్తున్నారన్నారు.



అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని శుభ్రపరిచి , శ్రీకూర్మం గ్రామ ప్రజలకు, యాత్రికులకు ఉపయోగ పడేవిధంగా చొరవతీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు, శ్రీకూర్మాం గ్రామ ప్రజలు వినతి ం పత్రాన్ని మీకోసం కార్యక్రమంలో ఇదివరకు అందించినా ఫలితం మాత్రం సూన్యమని, రెండో విడతగా సోమ వారం అందజేశామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిప్రభుత్వ స్థలాన్ని కాపాడాలన్నారు.

# నిలిచిన రోడ్డు పనులపై సిర్సువాడ గ్రామస్తులు ధర్నా

## వంద రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే మాటలు తుస్



**కొత్తూరు, మే 27, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం సిర్సువాడ రోడ్డు పనులు కాంట్రాక్టర్ నిలిపి వేయడం తో సిర్సువాడ, కొత్త కొత్తూరు (కూర్మదాసుపురం) గ్రామస్తులు భారీ ఎత్తున సిర్సువాడ రోడ్డు పై ధర్నా చేపట్టారు. వంద రోజుల్లో రోడ్డు నిర్మాణం చేపడతామని ఇచ్చిన హామీ విస్మరించారని ఆందోళన కారులు తీవ్ర స్థాయిలో విమర్శించారు. రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డుకు ఇరువైపుల మట్టి బెర్మలు వేసి అర్ధంతరం పనులు నిలిపి వేశారని , గత వారం రోజులు గా కురుస్తున్న వర్షాలకు రోడ్డు బురద మాయంగా మారి, పలుచోట్ల నీరు నిలిచి పోవడం వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళన కారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రోడ్డు పనులు పూర్తి చేయడం లో ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గత ఆరు సంవత్సరాలు నుండి రోడ్డు పనులు చేపట్టదం లేదని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న రోడ్డు నిర్మాణం జరగలేదని, ఆరోపించారు. గ్రామస్తులు ఇబందులు ఎదుర్కొంటున్న పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహా రిస్తున్నారని గ్రామస్తులు ధ్వజ మెత్తారు. రోడ్డు పునర్నిర్మాణం కోసం యన్ ఆర్ జి యి యస్ నుండి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేశారు ఇప్పటికే రోడ్డు కాంట్రాక్టర్ పై పలు ఆరోపణలు ఆందోళన కారులు చేయడం గమనార్హం. తక్షణమే రోడ్డు పనులు చేపట్టాలని సిర్సువాడ కొత్త కొత్తూరు గ్రామస్తులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా చేపట్టిన ఆందోళన లో రెండు గ్రామాలకు చెందిన యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం.

# గొండు శంకర్ కు సాదరంగా ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్

**శ్రీకాకుళం, మే 27, మేజర్‌న్యూస్:** మంత్రి నారా.లోకేష్ ఆహ్వానించిన తీరు వర్ణించలేమని శ్రీకాకుళం ఎమ్యెల్యే గొండు.శంకర్ అన్నారు. మహానాడు పండగలో విరామమం లేకుండా అన్నీ తానై పూర్తి బాధ్యతలను తన భుజస్కంధాలపై వేసుకొని విజయవంతం చేసిన భావినేత నారా.లోకేష్ సాధనంగా ఆహ్వానించినా తీరు అమోహమన్నారు. తెలుగు దేశం పార్టీ కీలక నిర్ణయాల్లో లోకేష్ ముద్ర కనబడుతుందని, ముఖ్యమంత్రిగా లోకేష్ ను చూడాలని తెలుగు దేశం పార్టీ శ్రేణులు కోరుకుంటున్నాయని, కల్మషం లేని వ్యక్తి లోకేష్ అన్నారు. ఈ రోజు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాం జలి, తెలుగు తల్లి గీతాలా పనతో మొదల య్యాయని, వేల మంది పార్టీ ప్రతినిధుల సభలో సంస్థాగత నిర్మాణం, విధివిధానాలు, సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై నేతల కు దిశానిర్దేశం చేశారని, ఏడా ది పాలనలో చేపట్టిన అభివృ ద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తీర్మణం చేయనున్నారన్నారు.



## విశాఖపట్నం పోర్ట్‌లో
# ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ప్రారంభం




**విశాఖపట్నం, మే 27, మేజర్ న్యూస్:** విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో చైర్‌పర్సన్ డా. ఎం. అంగముత్తు , ఐఏఎస్ చేతుల మీదుగా ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్లను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్‌లో ప్రారంభించారు. ఇది పోర్టులో గ్రీన్ ఎనర్జీ మరియు సస్టెయినబుల్ ట్రాన్స్‌పోర్ట్ మౌలిక సదుపాయాల ఏర్పాటులో కీలకమైన ముందడుగుగా నిలుస్తోంది. రెండు డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు మరియు రెండు ఏసీ ఛార్జింగ్ స్టేషన్లు (7 నుండి 22 కిలోవాట్ల శక్తితో) ఏర్పాటు చేశారు . వీటి ద్వారా ఒకేసారి ఆరు ఎలక్ట్రిక్ వాహనాలను ఛార్జ్ చేయడం సాధ్యపడుతుంది. ఇది పర్యావరణ సహిత అంశాల కల్పనలో పోర్టు ఇస్తున్న ప్రాధాన్యతకు అద్దం పడుతోంది. పోర్టులో ఈవీ ఛార్జింగ్ సదుపాయాల ఏర్పాటుతో, మంత్రిత్వ శాఖ రూపొందించిన హరిత సాగర్ మార్గదర్శకాల్లో పేర్కొన్న లక్ష్యాలను పోర్ట్ సమర్ధవంతంగా సాధిస్తోంది. ఇది సముద్ర రంగంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించే దిశగా భారత ప్రభుత్వం చేపట్టిన గ్రీన్ ఎనర్జీ ప్రోత్సాహానికి వీవీపీఏ ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోంది. పోర్టు అన్ని విభాగాలలో పర్యావరణ పరిరక్షణకు ఇస్తున్న ప్రాధాన్యతకు పర్యావరణ సహిత కార్యకలాపాలకు ప కట్టుబడి ఉందని ఈ సందర్భంగా చైర్పర్సన్ అంగముత్తు పేర్కొన్నారు. పోర్ట్ కార్యదర్శి టి. వేణు గోపాల్ ఈ వివరాలను మీడియా కు విడుదల చేశారు.

## విశాఖ పోర్ట్ ట్రస్ట్ చైర్మన్‌తో ఎమ్మెల్యే వంశీ భేటీ




**విశాఖపట్నం, మే 27, మేజర్ న్యూస్:** విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని మత్స్యకారులతో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖపట్నం పోర్టు చైర్మన్ ను కలిశారు. ఈ సందర్భంగా ఫిషింగ్ హార్బర్లో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను పోర్టు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా కోవిడ్ టైంలో మత్స్యకారులు పోర్టుకు కట్టాల్సిన పన్నులను చెల్లించని నేపథ్యంలో ఆ సమయంలో చెల్లించాల్సిన ఈ బకాయిలను రద్దు చేయాలని ప్రధానంగా కోరారు. దీనితో పాటుగా పడవలను వార్ఫ్ పై ఉంచేందుకు అవసరమైన క్రేన్లను పోర్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే తో పాటు ఏపీ మేకనైజ్ డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్ అసోసియేషన్, డాల్ఫిన్ అసోసియేషన్ ప్రతినిధులు పోర్టు చైర్మన్ తో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో మత్స్యకారులు అడిగిన సమస్యలను పరిష్కరిస్తామని పోర్టు చైర్మన్ హామీ ఇచ్చారు. అనంతరం ఎంఎల్ఏ వంశీ మాట్లాడుతూ తాను మత్స్యకారులకు హామీ ఇచ్చిన విధంగా సమస్యల పరిష్కారం కోసం మత్స్యకార నాయకులను నేరుగా పోర్టు చైర్మన్ తో సమావేశపరిచానని వెల్లడించారు. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా చైర్మన్ తో మత్స్యకారుల సమావేశాన్ని ఏర్పాటు చేయలేదని ఆయన గుర్తుచేశారు. త్వరలోనే మత్స్యకారుల డిమాండ్ మేరకు సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే వెల్లడించారు. మరోవైపు ఎస్ఎల్ కాలువ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని.... ఎమ్మెల్యే చైర్పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు మత్స్యకార నాయకులు , దక్షిణ నియోజకవర్గానికి సంబంధించిన కూటమి నేతలు, ఫిషింగ్ హార్బర్ మరబోటు సంఘాల నేతలు అప్పారావు , లక్ష్మణ రావు , వీర్రాజు , నరసింహ రావు , బాలాజీ , ధన రాజు , చిన్న , దాసు , కామేశ్వర రావు తోపాటు ఫిషేరేష్ జే డి లక్ష్మణరావు , ఎఫ్ డి ఆషా జ్యోతి, జీవీఎంసీ డి ఈ వేంకటేశ్వర రావు పాల్గొన్నారు

## వేసవి విజ్ఞాన శిబిరంలో పుస్తక పఠనం



**గరుగుబిల్లి, మే 27, మేజర్ న్యూస్:** గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమంలో భాగంగా మంగళ వారం విద్యార్థులకు పుస్తక పఠనం కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యా ర్థులకు పలు కార్యక్రమాలను నిర్వ హిస్తున్నారు. స్టోరీ టెల్లింగ్ లో భాగ ముగా పరవస్తు చిన్నయ్యసూరి రచించిన మిత్రలాభం, మిత్రభేదం కథలు విద్యార్థులకు చదివి వినిపించారు. అదేవిధంగా క్రీడా పోటీల్లో భాగంగా చదరంగం క్యారం బోర్డు తదితర ఆటల పోటీలను నిర్వహిం చామని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా మధుసూదనరావు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యా హ్నం 12 గంటల వరకు కార్యక్రమం ను నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈవేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొం టున్నారని పేర్కొన్నారు. ఈకార్య క్రమములో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**రామభద్రపురం, మే 27, మేజర్ న్యూస్:** యోగాపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని బొబ్బిలి డివిజన్ డీఎల్డీవో ఎం. కిరణ్ కుమార్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం యోగాపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 31 వరకు గ్రామాల్లో యోగాపై పోటీలు నిర్వహించాలన్నారు. అలాగే జూన్ 2 నుంచి 7 వరకు మండల స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామంలో 9 మంది టీవోటీలను ఎంపిక చేసి వారికి శిక్షణా తరగతులు నిర్వహించాలని కోరారు. టీవోటీలంతా రిజిస్ట్రేషన్ చేసి ఆన్లైన్లో ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, ఈవోపీఆర్డీ వెంకటరమణ, ఉపాధిహామీ పథకం ఏపీవో గొలగాని త్రినాధరావు, ఏపీఎం అన్నపూర్ణ పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులనే నియమించాలి

**గుమ్మలక్ష్మీపురం, మే 27, మేజర్ న్యూస్:** గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయులను బదిలీలు చేపడుతున్న నేపథ్యంలో ఐటీడీఏ పరిధిలో ఉన్న అన్ని గిరిజన సంక్షేమ బాలికలు ఆశ్రమ పాఠశాలల్లో మహిళ ఉపాధ్యాయులచే నియామకాలు చేపట్టాలని ఆదివాసీ గిరిజనాభ్యుదయ సంఘం అధ్యక్షుడు ఆరిక చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన గుమ్మలక్ష్మీపురంలో విలేకరులతో మాట్లాడుతూ, గతంలో బాలికలు పాఠశాలలో పురుష ఉపాధ్యాయులను నియమించడం ద్వారా బాలికలు పై లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటనలు చాలా ఉన్నాయన్నారు. అలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా ఉండాలంటే బాలికలు పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులనే నియామకం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో దినసరి మరియు ఔట్సోర్సింగ్ పద్ధతిలో దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులు కూడా స్థానచలనం కల్పించాలని కోరారు.

## రాష్ట్ర పండుగలా ఎన్టీఆర్ జయంతి: కలెక్టర్

**విశాఖపట్నం, మే 27, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్.టి. రామారావు జయంతిని ఈనెల 28 తేదీన రాష్ట్ర పండుగగా జరపాలని ప్రభుత్వం ఆదేశించినట్టు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ మీటింగ్ హాలులో బుధవారం ఉదయం 10.00 గంటలకు జయంతి వేడుకలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఇతర శాఖల అధికారులు, వారి సిబ్బందితో సహా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా ఆదేశించారు.

## ఆంధ్ర థియేటర్ కళాబృందం ఎయిడ్స్‌పై వీధి నాటకం



**రామభద్రపురం, మే 27, మేజర్ న్యూస్:** రామభద్రపురం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలోవీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి / ఎయిడ్స్ ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర థియేటర్ కళా బృందం తో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా మంగళవారం వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలకు ఆంధ్ర థియేటర్ కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో సచివాలయం సిబ్బంది,లోకల్ ఆశా వర్కర్స్, వై డి వో ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ బాబు,ఎ.ఎన్.ఎం,ఓ.ఆర్.డబ్ల్యూ , మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్ కోటలో ప్రారంభమైన యోగా శిక్షణ తరగతులు



**లక్కవరపుకోట, మే 27, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ఆవరణలో యోగా శిక్షణ తరగతులు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి వీటిని తాసిల్దార్ ప్రసాదరావు ఎంపీడీవో ఎస్ అప్పారావు ఎస్సై ప్రవీణ్ పడాల్ పర్యవేక్షణలోట్రైనర్ల సహాయంతో మొదటి రోజు శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిసాయి ఈ సందర్భంగా తహ సిల్దారు మాట్లాడుతూ భారతీయ చరిత్రలో యోగ ఒక గొప్ప విద్యా పేర్కొన్నారు అని యోగాసనాలను ఎవరైతే క్రమం తప్పకుండా అబ్యాసన చే స్తుంటారో వారికి శారీరక మానసిక రుగ్మత నుంచి రక్షణ కచ్చితంగాలభిస్తుంది అని అందుకే ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రసిద్ధి పొందిందని ఇప్పుడు అనేకదేశాల్లో యోగాను ఆను సరిస్తూ అనేక మానసిక రుగ్మతల నుండి ఉపసమనం పొందుతున్నారని తహసిల్దార్ అన్నారు అందుకే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరూ యోగాని అభ్యసించాలనే ఉద్దేశంతో ఐదు రోజుల శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ శిక్షణ పూర్తి చేసుకున్న సచివాలయ సిబ్బంది తరువాత గ్రామాలలో ఒక్కొక్కరు 50 మందికి ఈ యోగ అభ్యసనాలను నేర్పించవలసి ఉంటుందనిఅన్నారు యోగ ఆపేసించడం ద్వారా మానసిక ప్రశాంతత లభించి గ్రామాలలో వాతావరణంమెరుగుపడి మనుషుల్లో ప్రశాంత చింతన చ ఏర్పడుతుందని ఆయన అన్నారు మహర్షులు ఎన్నో ఏళ్ళు తపస్సు చేసి ఎన్నో శక్తులు పొంది ఎన్నో ఏళ్ళు ఆరోగ్యం గా జీవించారు అని ఈ తపస్సు నే యోగా గా పిలుస్తారు అని ఎస్ ఐ అన్నారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్లు సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సీతంపేట కార్యాలయంలో ప్రజల వద్ద నుంచి నేరుగా
# అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**అక్కయ్యపాలెం, మే 27, మేజర్‌న్యూస్:** దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సాయంత్రం నాలుగు గంటల నుంచి 9 గంటల వరకు ప్రజల వద్ద నుంచి నేరుగా పలు సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించగా, మిగిలి ఉన్న సమస్యలపై వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో సౌత్ నియోజకవర్గం లో ఇప్పటివరకు చేపట్టిన, చేపట్టబోతున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలపై చర్చించారు. నియోజకవర్గంలో పరిష్కారం కానీ ఏమైనా సమస్యలు ఉన్న , రోడ్లు, డ్రైనేజీ , వాటర్ ,వంటి అభివృద్ధి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నియోజవర్గ నేతలకు తెలిపారు. సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసానని తెలిపారు. త్వరలో చేపట్టబోతున్న కార్యక్రమాలను వివరించారు..

## శ్రీ పోలమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఆరిలోవ, మే 27, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ శ్రీపోలమాంబ అమ్మవారి ఆలయంలో అమావాస్య మంగళవారం సందర్భంగా హెూమం, అభిషేకములు, ప్రత్యేక పూజలు ప్రధాన అర్చకులు భైరవ బొట్ల రమేష్ శర్మ నేతృత్యంలో వేదమంత్రాల మధ్య ఘనంగా నిర్వహించారు. శివారు గ్రామాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించి,తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.అర్చకులు రమేష్ శర్మ మాట్లాడుతూ నెలలో వచ్చే అమావాస్య రోజున హెూమం జరుపుతామని అన్నారు. హెూమ పూజలో పాల్గొనాలనుకునేవారు ముందుగా రమేష్ శర్మను సంప్రదించవలసినదిగా కోరారు.

## గోడ పత్రికల ఆవిష్కరణ



**పెద గంట్యాడ, మే 27, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం పెద గంట్యాడ పో తిన సన్యాసి రావు భవన్ వద్ద సిపిఐ శ్రేణులు గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని సిపిఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న దని అన్నారు. ఎన్నికలు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ లన్నింటిని అమలు చేయాలని , సూపర్ 6 ను అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె. వనజాక్షి , నాయకులు జి. ఆనంద్ , కె. అచ్యుత రావు , పిల్లా సూర్య పద్మ , పి.అప్పల రాజు , భాస్కర్ రావు పాల్గొన్నారు.

## విత్తనాలపై ఎన్. సి సి విద్యార్థులకు అవగాహన



**ఆరిలోవ, మే 27, మేజర్‌న్యూస్:** ఇందిరా గాంధీ జులాజికల్ పార్క్ గ్రీన్ క్లైమేట్ ఎన్జీవో సంయుక్తంగా జాతీయ క్యాడెట్ కోర్ ( ఎన్.సి.సి) విద్యార్థుల ఉత్సాహదరిత భాగస్వామ్యంతో సీడ్ బాల్ తయారీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. క్యూరేటర్ జి మంగమ్మ మాట్లాడుతూ మన దేశీయ విత్తనాలను పరిరక్షించడం ఆనంద దాయకం అన్నారు. విత్తన బంతులతో సామాజిక వనాలు పెంచడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. వేసవిలో మనం తినే పండ్ల విత్తనాలతో విత్తన బంతులు చేయండి అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అడవులు జీవరాశికి ఊపిరితిత్తుల వలే పని చేస్తాయన్నారు. విత్తన బంతులతో సామాజిక వనాలు పెంచడం అవసరం అని ఆంధ్ర ప్రదేశ్ ఎన్ సిసి 13వ బెటాలియన్ ఎల్ టి కల్నల్, కమాండింగ్ ఆఫీసర్ నీరజ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్ గోపాల నాయుడు, గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, పీపుల్స్ పవర్ ఎన్జీవో ప్రతినిధులు, ఎన్ సిసి డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ స్వర్ణిం, సుబేదార్ మేజర్ శ్రీనివాస్, సుబేదార్ సుహాన్ సింగ్, సునీల్ సింగ్ రవీంద్రసింగ్, అసోసియేట్ ఎన్సీసి అధికారులు కెప్టెన్ అనంత్ భాస్కర్, కెప్టెన్ ఎ. కళ్యాణ్ అశోక్, కెప్టెన్ ఉమానాగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## పోలమాంబ తల్లి ఆశీర్వాదాలు తీసుకున్న
# భీమిలి వై.ఆర్. సి. పార్టీ ఇంచార్జ్



**భీమునిపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** భీమిలి మండలం, పెదనాగమయ్యపాలెం పంచాయతీ శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం లో సందడి చేసిన భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు. భీమిలి మండలం, పెదనాగమయ్యపాలెం పంచాయతీ యంపిటిసి తోట ఎల్లారావు అభిమాన పిలుపుతో సర్పంచ్ (భీమిలి నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్) బొడ్డు దుర్గారావు కార్యనిర్వాహణ లో మంగళవారం జరిగిన శ్రీశ్రీశ్రీ పోలమాంబ - భూలోకమ్మ రమణమ్మ - దుర్గాలమ్మ అమ్మవారి మహోత్సవం లో పాల్గొని వెదపండితులు మంత్రోచ్చారణ మద్యలో భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమం లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు తీసుకోవడం జరిగింది. పండుగ మహోత్సవం కి విచ్చేసిన మజ్జి శ్రీనివాసరావు కి ఎల్లారావు, బొడ్డు దుర్గారావు లు ఘనమైన సాదర స్వాగతం పలికారు.పిలిచిన వెంటనే ఆహ్వానం మన్నించి విచ్చేసిన తమని ఆనందింపజేసిన మజ్జి శ్రీనివాసరావు కి, మండలం నాయకులుకు,కార్యకర్తలకు తోట ఎల్లారావు, బొడ్డు దుర్గారావులు ధన్యవాదాలు తెలిపారు.

# ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె ఉధృతి
## - వేలాది మందితో ఉక్కుఅడ్మిన్ బిల్డింగ్ ముట్టడి

**గాజువాక, మే 27, మేజర్‌న్యూస్:** స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మె ఉదృతం అవుతోంది. సోమవారం రీజనల్ లేబర్ కమిషనర్ ఆఫీస్ లో జరిగిన చర్చలు విఫలం కావడంతో ఉక్కుఅఖిలపక్ష కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు అడ్మిన్ బిల్డింగ్ ముట్టడికి పిలుపునిచ్చాయి. స్పందించిన వేలాదిమంది కార్మికులు అడ్మిన్ బిల్డింగును ముట్టడించారు . దీంతో మంగళవారం ఉదయం నుంచి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అడ్మిన్ బిల్డింగ్ ముందస్తు సమాచారం ఉన్న పోలీసులు సైతం భారీగా మోహరించి కార్మికులను లోపలికి వెళ్లకుండా అడ్డుకునేందుకు పూనుకోవడంతో ఇరుపక్షాల మధ్య తోపులాట, తీవ్ర వాగ్వాదం జరిగింది. కొందరు యూనియన్ నాయకులు క్రిందపడిపోయారు. మండుటెండను సైతం ఖాతరు చేయకుండా కార్మికులు బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా అఖిలపక్ష కార్మిక ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ఎం జగ్గు నాయుడు, 78 వ వార్డు కార్పొరేటర్ బి.గంగారావులు మాట్లాడుతూ 8 రోజులుగా కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ,విశాఖ ఎంపీ శ్రీ భరత్ కనీసం పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ఉరిశిక్ష వేసే ముందు ఖైదీని కూడా ఆఖరి కోరిక అడుగుతారని 20 నుంచి 30 ఏళ్లుగా పనిచేస్తున్న వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులను అర్ధాంతరంగా రోడ్డున పడేస్తే వీరి కుటుంబ జీవితాలు ఏం కావాలని ప్రశ్నించారు. కార్మిక చట్టాలను ఉల్లంఘించి విచ్చలవిడిగా కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు. మోడీ ప్రభుత్వ ఆదేశాలతో కార్మికులను కాంట్రాక్టర్లను బెదిరించి తమకు ఓట్లు వేసి గెలిపించిన కార్మిక కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంటే దీన్ని ఆపాల్సిన బాధ్యత టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. వీరు కార్మికుల పక్షాన నిలవకుండా, కార్మికులకు అండగా నిలుస్తున్న కార్మిక ప్రజాసంఘాలు ,రాజకీయ పార్టీలపై ప్రెస్ మీట్ లు పెట్టి విషం కక్కడం ఉక్కు కాంటాక్ట్ కార్మికులను ఒంటరి పాటు చేసి దెబ్బ తీసే కుట్రలో భాగమేనని అన్నారు. ఇప్పటికైనా వీరు ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు అనుకూలమా కాదా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కాంటాక్ట్ కార్మికులు చేసే పనులను ఎగ్జిక్యూటివ్ లు ,నాన్ ఎగ్జిక్యూటివ్స్ తో 12 గంటల డ్యూటీలు చేయిస్తూ, పని భారం పెంచుతూ ఉత్పత్తికి విఘాతం కలగలేదని ప్రకటిస్తున్నది. కాంట్రాక్టర్లకు టెండర్లు రద్దు చేస్తామని లేఖలు పంపడం, కాంట్రాక్టర్ల ద్వారా కార్మికులను బెదిరించడం, కార్మికుల బయోమెట్రిక్ నిలిపివేయడం, వీరి స్థానంలో కొత్త వారిని నియమించడానికి కుట్రలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కొత్త వారితో పని చేయించడానికి స్టీల్ ప్లాంట్ లో మట్టి తయారు చేయడం లేదని, ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన స్టీల్ ఉత్పత్తి అవుతోందని దీనికి పాత స్కిల్డ్ కార్మికులు లేకుండా ఉత్పత్తి అసాధ్యమని ,ఈ విషయం యాజమాన్యానికి తెలిసినా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో కావాలని తొలగింపులకు పూనుకొంటోందని విమర్శించారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకొని, భవిష్యత్తులో ఏ ఒక్కరిని తొలగించకుండా చర్యలు చేపట్టకపోతే ఈ ఉద్యమం మరింత ఉదృతం అవుతుందని హెచ్చరించారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు నమ్మి రమణ ,మంత్రి రవి,యు.వంశి , యు అప్పారావు,పి భాస్కరరావు తదితరులు మాట్లాడుతూ సమ్మెచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు తొలగిస్తే బయట పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ,విశాఖ ఎంపీ శ్రీ భరత్ వెంటనే జోక్యం చేసుకొని కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని, ఉపాధిని కాపాడాలని ,తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకునేలా వెంటనే చర్యలు చేపట్టాలని, పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికు కుటుంబాల జీవితాల మనుగడకే ప్రమాదం వచ్చినందున కాంట్రాక్ట్ కార్మికులందరూ స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రేపు 28 న అన్ని గేట్లు వద్ద కరపత్రాలు పంచుతూ సమ్మె జయప్రదానికి కృషి చేయాలని ,9 గంటలకు అడ్మిన్ బిల్డింగ్ వద్ద నిరసన కొనసాగించాలని కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చారు.

# మహానాడు కార్యక్రమానికి వందలాదిగా తరలిన టిడిపి కార్యకర్తలు

**అనందపురం, మే 27, మేజర్‌న్యూస్:** అనందపురం మండలం టిడిపి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కడపలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి 25 కార్లు బస్సులలో సుమారుగా 200 మంది మహానాడు వేదిక వద్దకు చేరుకొని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అయిన గంటా శ్రీనివాసరావు ని కలుసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ అయిన తత్రాజ్ అప్పారావు. కర్లపూడి శ్రీకాంత్ రాజు సర్పంచ్ బి ఆర్ బి నాయుడు. మహంతి శివాజీ.బంటు చిన్న.పప్పల శ్రీకాంత్. అప్పల రాము మాజీ సర్పంచ్ అప్పలరాజు మరియు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రెండు తులాలు పుస్తెలతాడు చోరీ



**సీతానగరం, మే 27, మేజర్ న్యూస్:** మండలంలో రామవరం పంచాయితీ రెడ్డి వానవలస గ్రామంలో రెడ్డి ప్రియాంకకు సంబంధించి రెండు తులాల పుస్తెలతారు చోరీ చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై ఎం రాజేష్ అందించిన వివరాలు ప్రకారం మంగళ వారం నాడు గ్రామంలో రెడ్డి ప్రియాంక తన కన్న వారి ఇంట్లో తండ్రి . ఇద్దరు పిల్లలతో ఇంట్లో పడుకుని ఉండగా అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లో కి ప్రవేశించి వరండాలో పట్టి మంచంపై పడుకున్న ఆమె తల ప్రక్కన ఉంచిన సుమారు రెండు తులాలు విలువ చేస్తే పుస్తెలతాన్ని తీసుకొని వెళ్ళిపోవడం జరిగిందని ఈ సమయంలో ఆమె వారి ఇంటికి ఎటువంటి డోర్లు వేసుకోకపోవడం వల్ల ఇంటి వెనకవైపు నుంచి సదర వ్యక్తి ఇంట్లోనే ప్రవేశించి ఈ దొంగతనం చేయడం జరిగిందని ఆమె ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొందని ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు . ఈ సంఘటన కు సంబంధించి క్లూస్ టీమ్స్ సిసిఎస్ వారు కూడా నేర స్థలాన్ని పరిశీలించడం జరిగింది.

## కడప మహానాడులో ఎమ్మెల్యే విజయ చంద్ర సందడి



**పార్వతీపురం, మే 27, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కడప జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడులో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సందడి చేశారు. మంగళవారం ఉదయం టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులతో కలిసి తొలిరోజు మహానాడు కార్యక్రమంలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేలను కలిసి పార్టీ కార్యక్రమాలు, మహానాడు నిర్వాహణ, ప్రభుత్వం పనితీరు తదితర అంశాలపై చర్చించారు. పార్టీ అధినేత చంద్రబాబు ప్రారంభ ఉపన్యాసం, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిపాదించిన ఆరు కార్యక్రమాల గురించి సహచర ఎమ్మెల్యేలతో మాట్లాడిన ఎమ్మెల్యే విజయచంద్ర, అవి పూర్తిస్థాయిలో అమలు అయితే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి తిరుగుండదని విశ్లేషించారు. లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం నాయకులకు,కార్యకర్తలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహానాడులో సీతానగరం టీడీపీ నాయకులు సందడి



**సీతానగరం, మే 27, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి మూడు రోజులపాటు కడపలో జరుగుతున్న మహానాడులో సీతానగరం నాయకులు సందడి చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి మండలం నుంచి టిడిపి నాయకులు తరలి వెళ్లారు. కడపలో మంగళ వారం నుంచి ఈనెల 29వ తేదీ వరకు జరగనున్న మహానాడు కార్యక్రమానికి పార్వతిపురం శాసనసభ్యుడు బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రైతు వేణుగోపాల్ నాయుడు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణపల్లి అరవింద్, పెంట సత్యం. భోగి శంకర. టీ అప్పలనాయుడు ప్రసాద్ తో పాటు పలువురు పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగా దినోత్సవ వేడుకలు



**గుమ్మలక్ష్మీపురం, మే 27, మేజర్ న్యూస్:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులు ఆధ్వ ర్యంలో మంగళవారం నిర్వహిం చారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంతర్జాతీయ స్థాయిలో యోగా విశిష్టతను తెలియజేస్తూ ప్రతి భారతీయుడు యోగాసనాలు వేసి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని ఆదేశించిన నేపథ్యంలో మంగళవారం డిగ్రీ కళాశాలలో విద్యార్థులు యోగాసనాలను వేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వారి ఆదేశానుసరం కళాశాలలో ఈకార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ శాఖ ఏర్పాటు చేయడమైనదని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి రామయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీ వరం తెలిపారు.

## మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల

**లక్కవరపుకోట, మే 27, మేజర్ న్యూస్:** మండలంలోని జంభాదేవపేట గ్రామ కేంద్రంగా నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల పాఠశాల లో ఐదవ తరగతిలో ప్రవేశాలకు సంబంధించి నిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాలు మంగళవారం విడుదల య్యాయి వీటిని పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ పాత్రో నోటీసు బోర్డులో అంటించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ పాత్ర మాట్లాడుతూ 5వ తరగతి పరీక్ష పాల్గొన్నవారు సాధించిన మెరిట్ లిస్టును క్యాటగిరి ప్రకారం విడుదల చేయడం జరిగిందని ఇప్పటికే సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ఫోన్ ద్వారా కూడా తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు నిర్దేశించిన జూన్ నెల 3 వ తేది లోపు విద్యార్థినీలు పాఠశాలలో సంబంధించిన పత్రాలుతో వచ్చి జాయిన్ అవ్వాల్సిందిగా ఆయన తెలియజేశారు మొదటి విడత ప్రవేశాల ముగిసిన తర్వాత ఇంకా ఎవరైనాజాయిన్ కాక పోతే రెండవ విడత మిగిలి ఉన్న వారి జాబితాను విడుదల చేస్తామని ఆయన అన్నారు క్రమశిక్షణతో కూడిన మెరిట్ విద్యను అందించడం ఈ పాఠశాల యొక్క ప్రత్యేకత అని గడిచిన ఏడాదిలో చదివిన విద్యార్థులు ఈ ఏడాది 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించారాని ఈ ఫలితాలే దీనికి దర్శనం అన్నారు.




## డిఎ జుగా అవగాహన కార్యక్రమాలు విజయవంతం చేయాలి: కలెక్టర్







**పార్వతీపురం, మే 27, మేజర్ న్యూస్ :** ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డిఎ జెజియుఎ) అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జూన్ 15 నుండి 30 వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమాలను త్రికరణ శుద్ధితో అమలు చేయుటకు కృషి చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాలలో సేవలు, మౌలిక సదుపాయాలను కల్పించుటలక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని ఆయన చెప్పారు. గ్రామ స్థాయి / క్లస్టర్ స్థాయి శిబిరాల ద్వారా వివిధ సౌకర్యాలను క్షేత్ర స్థాయిలో అందించుటకు ఉద్దేశించడం జరిగిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్ కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, కిసాన్ క్రెడిట్ కార్డ్ పియం కిసాన్ కార్డులు, జన్ ధన్ ఖాతా, పిఎం జెజెబివై, పిఎం ఎస్ బివై బీమా కవరేజ్, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ సామాజిక భద్రత పింఛన్లు, ఉపాధి హామీ, పియం విశ్వకర్మ, ముద్ర తదితర జీవనోపాధి పథకాలు, పియం యంవివై, ఇమ్యునైజేషన్ తదితర స్త్రీ శిశు సంక్షేమ ప్రయోజనాలు, మొదలైనవి అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పివిటిజి గృహాలు, గిరిజన గ్రామాలను గుర్తించడం, గ్రామ స్థాయి / క్లస్టర్ స్థాయి శిబిరాలను నిర్వహించడం, ఆరోగ్యం, ఆహారం, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, వ్యవసాయం, రెవెన్యూ ఇతర విభాగాల సమన్వయంతో ప్రచార కాలంలో తదితర కార్యకలాపాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆధార్, ఇ - కె వై సి డాక్యుమెంటేషన్ సంబంధిత సేవల కోసం సంబంధిత విభాగాలు పనిచేస్తాయన్నారు. గ్రామ స్థాయిలో విజయవంతం కావాలని, ఆధార్ లో నమోదు కానివారిని అంగన్వాడీ సిబ్బంది నమోదు చేయించాలని ఆయన ఆదేశించారు. చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాల పోషక విలువలు తెలియజేయుటకు ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పాడైన గుడ్లను ఎట్టి పరిస్థితుల్లోను అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేయరాదని ఆయన ఆదేశించారు. రక్త హీనత లేకుండా దృష్టి సారించాలని, ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి ఆసుపత్రిలో చేర్పించాలని ఆయన చెప్పారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగరాదని ఆయన స్పష్టం చేశారు. పుట్టిన బిడ్డకు పాలు పట్టే విధానం తెలియక పోవడం వలన కూడా కొన్ని శిశు మరణాలు జరుగుతున్నాయని, పాలు పట్టే విధానం పట్ల అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. గిరి చైతన్యం డిజిటల్ మీడియా వాహనం ద్వారా కూడా పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఎన్ ఆర్ సి కేంద్రాలకు ప్రతిపాదనలు సమర్పించాలిపౌష్టిక ఆహారం అందించే పునరావాస కేంద్రాలకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కేంద్రం అవసరాలను గుర్తించి పక్కాగా ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేయనున్న పాల పిండి ప్యాకెట్ లు విడుదల చేశారు. బాల్య వివాహాలు నివారణ, తదితర అంశాలపై తయారు చేసిన పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## జంఝావతికి సామూహిక హారతి కార్యక్రమంలో పాల్గొననున్న భారతనంద స్వామిజీ



**గుమ్మలక్ష్మీపురం, మే 27 (మేజర్ న్యూస్):** జంఝావతి ప్రాజెక్ట్ నిర్మాణం ఇప్పుడు పూర్తి కాకపోతే మరెప్పుడూ కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు భారతానంద స్వామీజీ. పార్వతిపురం మన్యం జిల్లా కొమరాడ మండలం, రాజ్యలక్ష్మిపురం వద్ద 1976లో ప్రారంభించిన జంఝావతి ప్రాజెక్టు నేటికి ఐదు దశాబ్దాలు పూర్తవుతున్నా ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి కాకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. సుమారు 25 వేల ఎకరాలకు ఐదు మండలాల్లోని 75 గ్రామాలకు సాగునీరు అందించే ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి కాకపోవడం వలన ఆ ప్రాంత ప్రజలు, రైతులు పంటలు పండక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురై వలస బాట పట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. జంఝావతి ప్రాజెక్టు వద్ద నేను పాల్గొనే ఈ యొక్క సామూహిక హారతి కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం ద్వారా భవిష్యత్ కార్యాచరణ పై తగిన సూచనలు, సలహాలు తీసుకుని అదేరోజు భవిష్యత్తు కార్యచరణ ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఈ కార్యక్రమానికి సంఘీభావంగా ఈనెల 30న అదే రోజు ఉత్తరాంధ్ర వ్యాప్తంగా రైతులు, రైతు సంఘాలు, మహిళలు, ప్రజా సంఘాలు మీకు దగ్గరలోని జలవనరుల వద్ద హారతి కార్యక్రమాన్ని చేపట్టి ఐదు దశాబ్దాలుగా పూర్తికాని జంఝావతి ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలని భారతనంద స్వామీజీ ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

## యోగా కార్యక్రమంపై భారీ ర్యాలీ




**గరుగుబిల్లి, మే 27, మేజర్ న్యూస్:** ఈనెల 30వ తేదీన తోటపల్లి శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయం వద్ద నిర్వ హిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి అధికారు లు మంగళవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈమేర కు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నుంచి బస్టాండ్ మీదు గా ఎంపీడీవో కార్యాలయం వరకు యోగాంధ్ర కార్యక్రమం యొక్క ఆవ శ్యకతను తెలియజేసేందుకు ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా జరి గిన సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమంకు మండలం నుంచి అధిక సంఖ్యలో అధికారులు హాజరుకావాలని కోరారు.మండల తహసిల్దార్ పి బాల మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాలలో భాగ ముగా యోగాంధ్ర కార్యక్రమమును విజయవంతం చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.ఈకార్య క్రమంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఏవో నాలి అర్జున రావు,మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు,ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీ నాథ్, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది బెంకిలి శ్రీనువాసరావు, వెలుగు సీసీలు చందాన తిరుపతి రావు బొంగు రామినాయుడు,వి లక్ష్మణరావు,టి చంద్రమోహన్, మరియదాసు, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కర రావు, కొప్పర రమేష్, ఉడమల శాంతికుమారి పాల్గొన్నారు.

## గిరిజన గురుకులంలో ఇంటర్ సీట్లు పెంచాలి

**గుమ్మలక్ష్మీపురం, మే 27 (మేజర్ న్యూస్):** పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటిడిఏ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ సీట్లు పెంచాలని, కళాశాలలో ఇంటర్మీడియట్ కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అందిరికీ సీట్లు కేటాయించి ప్రవేశాలు కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లా సురేష్ కోరారు. ప్రవేశాలు లేనియెడల గిరిజన విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారన్నారు. ప్రైవేటు కళాశాలల్లో ఫీజులు చెల్లించే ఆర్థిక స్తోమత లేక గిరిజన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనీ, ఇంటర్మీడియట్ సీట్లు కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశాలు కల్పించే విధంగా ఐటిడిఏ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

## ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో




**గరుగుబిల్లి, మే 27, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు సమ యపాలన పాటించి సరైన వేతనం పొందాలని మండల పరిషత్ అభి వృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామములో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను మంగళ వారం పరిశీలించారు.ఈసందర్భ ముగా పనుల్లో పాల్గొన్న వేతన దారులకు సంబంధించిన మస్తర్లను పరిశీలించడంతో పాటు తగు సూచ నలు సలహాలను అందజేశారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అధికారులు నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేపడితే వేతనం గిట్టుబాటు అవుతుందన్నారు. మస్తర్ల నిర్వహణ, పనులకు వచ్చే వేతన దారుల హాజరును ఎన్ ఎం ఎస్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాల్సి ఉందని క్షేత్ర సహా యకులు నల్ల సూర్యనారాయణకు సూచించారు.అదేవిధంగా ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో వేతన దారులు ఉదయం 6 నుంచి పదిన్నర గంటలవరకు , అదేవిధంగా మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు పనుల్లో పాల్గొనా లని పేర్కొన్నారు.పనులు జరిగిన ప్రదేశంలో స్థానికంగా లభ్యమైన వనరులను సమ కూర్చుకుని టెంట్ లను వేసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొనే వేతనదారులు వడదెబ్బకు గురికాకుండా ఉండేలా తగు జాగ్ర త్తలు తీసుకోవాలని తెలియజేశా రు.ఈపరిశీలనలో క్షేత్ర సహాయ కులు నల్ల సూర్యనారాయణ,తది తరులు పాల్గొన్నారు.

## యోగ అవగాహన కార్యక్రమం




**బాడంగి,మే 27, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు, బాడంగి గ్రామంలోని గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా మంగళవారం యోగ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విజ్ఞాన తరగతులు ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు మొత్తం 40 రోజుల పాటు కొనసాగనున్నాయి. గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ మరియు పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవి బాబు సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు లక్ష్మీ పార్వతీ విద్యార్థులకు యోగాసనాల ప్రాధాన్యతను వివరిస్తూ, వాటి ఆచరణ విధానాన్ని చూపించడమే కాక, వాటి వలన కలిగే శారీరక, మానసిక లాభాలను వివరించారు. అంతేకాక, విద్యార్థులకు గణిత ట్రిక్స్ మరియు నీతి కథల ద్వారా విద్యపై ఆసక్తిని పెంచే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, "విద్యార్థులు చిన్నప్పటి నుండే యోగంపైన అవగాహన పెంపొందించుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండటం తో పాటు మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి," అని సూచించారు.ఈ కార్యక్రమం విద్యార్థులలో విద్యా అభిరుచి, ఆరోగ్యంపై అవగాహనను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.

## రేపటి నుంచి షిరిడి సాయిబాబా ఆలయంలో సప్తహకార్యక్రమం



**గరుగుబిల్లి, మే 27, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయి బాబా ఆలయంలో ఈనెల 29వ తేదీ నుండి 23వ వార్షికోత్సవము, మరి యు 19వ అఖండ సాయినామ సప్తాహం కార్యక్రమమును ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఈమే రకు వార్షికోత్సవం సందర్భముగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించడంతో పాటు వారం రోజులు పాటు ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి నామ సంకీర్తనను విజయవాడ నుంచి వచ్చిన ప్రత్యేక భజన బృందంతో పాటు భక్తులు ఆలపించనున్నారు.ఈమేరకు గురువారం ఉదయం కాకడహారతి, సుప్రభాతసేవ, పాలాభిషేకము, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. 30వ తేదీన అదేవిధంగా శ్రీ సాయిఅష్టోత్తర శతనామావళిపూజ, కుంకుమార్చ నలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.31వ తేదీన శ్రీవెంకటేశ్వరస్వామి వారికి విశేష తులసీ దళార్చనలు తదితర పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నా రు.1వతేదీన సుదర్శన హెూమములు జరుగుతాయని పేర్కొన్నారు.2వ తేదీన మహారుద్రాభిషేకం, విశేష బిల్వార్చనలు తదితర పూజ కార్య క్రమమును ఘనంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేయడం జరుగు తుందన్నారు. అదేవిధంగా మూడు, నాలుగు ఐదవ,తేదీలలో వార్షికోత్స వ పూజలుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో సాయి భిక్షా యాత్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. 2,3,4వతేదీలలో భిక్షయాత్ర కార్య క్రమము ఉంటుందన్నారు.5వతేదీన ఉదయం 7 గంటలనుండి శ్రీ స్వామి వారి మూలవిరాట్ కు క్షీరాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలుతో పాటు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.వార్షికోత్సవ%శీ% సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాద ములు స్వీకరించాలని కోరారు.

## పొట్టి శ్రీరాములు పాఠశాలలో యోగాభ్యాసము



**బొబ్బిలి, మే 27, మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్లో మంగళవారం కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆధ్వర్యంలో యోగాభ్యాసము కార్యక్రమం నిర్వహించారు.అనంతరం నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 156 మంది ట్రైనర్లకు 5 రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ నందు యోగాధ్యాపకులు ప్రసాద్ మాస్టర్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి కనకమహలక్ష్మి, మాస్టర్ ట్రైనర్ అరుణ, శాంతికుమారి మరియు కృష్ణవేణి వారి ద్వారా యోగాభ్యాసం పై శిక్షణ ఇవ్వడమైనది. ఇందులో యోగాలో ప్రాథమిక ఆసనాలు, ప్రాణామాయం, ధ్యానం లాంటి వాటిపై మరియు యోగ విద్య ఆవశ్యకతపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ట్రైనర్ ఈ 5 రోజులపాటు శిక్షణ తర్వాత మీ సచివాలయం పరిధిలో ఒక్కొకరు 50 మంది పౌరులకు శిక్షణ ఇవ్వాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ ఎం.జగన్మోహనరావు, మేనేజర్ రాఘవాచార్యులు, ఆర్ ఓ ఎం వి నాగరాజు, సచివాలయం ఇంచార్జీలు , సచివాలయం సెక్రెటరీలు, సిబ్బంది మరియు మెప్మా, ఆర్ పి లు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం..

# ప్రజల్లో చైతన్యం అవసరం



బాడంగి, మే 27, మేజర్ న్యూస్:యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని, అందుకే యోగా పై ప్రజల్లో బలమైన చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందని డివిజనల్ లెవల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డి.ఎల్.డి.ఓ) కిరణ్ కుమార్ యోగేంద్రన్ తెలిపారు. మంగళవారం ఆయన బాడంగి ఎంపీడీవో కార్యాలయానికి అకస్మాత్తుగా సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్. రామకృష్ణతో పాటు మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో కలిసి యోగా పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా యోగా కార్యక్రమాలను అమలు చేస్తోందని, జూన్ 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలు చేపడుతుంది అని తెలిపారు.ప్రజలు మానసికంగా ఉల్లాసంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా చేయడమే దీని లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమాల విజయవంతతకు అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం కలిగి పనిచేయాలని సూచించారు. యోగా గురించి ప్రజల్లో చైతన్యం పెంపొందించే దిశగా కృషి చేయాలన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



విజయనగరం టౌన్, మే 27, మేజర్ న్యూస్: ఈరోజు త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక విజయనగరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విజయనగరం రూరల్ మండలం లోని సారిక, చాకలి పేట, కోరాడ పేట, గుండాల పేట గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది., ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నాము అని , మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలు గా విభజింపబడి ఉన్నాడని - జీవాత్మ, ఆత్మ, పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు, భగవద్గీత లో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయి అని తెలిపారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- విజయనగరం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు వానపల్లి శంకరరావు, ప్రసాద్, వంశీ , రాజేష్, కోటి, సూరిబాబు, ఆదినారాయణ, శిరీష, ఝాన్సీ, కృష్ణవేణి, బంగారమ్మ , సౌజన్య లు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా యోగాభ్యాసనాలు



బొబ్బిలి, మే 27, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బొబ్బిలి మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో విద్యార్థులు, సచివాలయం సిబ్బంది, సంబంధించిన అధికారులు యోగాభ్యాసము చేసారు. ఈ సందర్భంగా యోగా గురువు ఈశ్వర వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆసనాలు వేయడం జరిగింది. అనంతరం యోగాంధ్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా 27వ తారీకు నుంచి 31 వ తారీకు వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం బొబ్బిలి నందు లు అందరకు శిక్షణ కార్యక్రమం జరుగుతున్నదని ఎంపిడిఓ పి రవికుమార్ తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన సచివాలయ సిబ్బంది తదుపరి గ్రామ సచివాలయాలు పరిధిలో అందరికీ 2.6.25 నుండి యోగ శిక్షణలు ఇవ్వడం అవుతుంది.

## కౌలు రైతులకు కౌలు కార్డులు పంపిణీ చేయాలి



బొబ్బిలి, మే 27, మేజర్ న్యూస్: రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ గ్రామ స్థాయి సిబ్బందికి ఎమ్మార్వో గారి ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగింది. దీని ప్రధాన ఉద్దేశం కౌలు రైతులకు కౌలుదార్ కార్డులు ప్రతిఘటన గుర్తించి వారికి సీజన ముందే కౌలుదార్ కార్డులు ఇప్పించాలని ఆదేశించడం జరిగింది . అదేవిధంగా అన్నదాత సుఖీభవ రికార్డు వెరిఫికేషన్ లో ఏవైతే ఆధార్ లింకు లేనివి, రాంగ్ ఖాతాలు గాని వంటి రికార్డులను రెవెన్యూ సిబ్బంది కూడా పాల్గొని క్లియర్ చేసి అన్నదాత సుఖీభవ కోసం సన్నద్ధం అవ్వాలని తెలిపారు .ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పనులన్నీ కూడా ఈ నెలాఖరులోగా పూర్తి చేసి ఇటువంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలందించాలి: బంగారు రాజు



పూసపాటిరేగ, మే 27, మేజర్ న్యూస్: రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల తెదేపా ఇంచార్జ్ అయిన కర్రోతు బంగారు రాజు కడప చేరుకొని మహానాడు ఏర్పాట్లును పరిశీలిస్తున్నారు. ముం దుగా కడప చేరుకున్న బంగారు రాజుకు మార్క్ఫెడ్ జిఎం పరిమళ జ్యోతి పుష్ప గుచ్చాన్ని అందించి సాదరంగా ఆహ్వానించారు. కార్యాలయంలో సిబ్బంది పనితీరును, దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు మెరుగైన సేవలను అందించే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండాలని చైర్మన్ బంగారు రాజు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో ఏర్పాట్ల పరిశీలనలో బిజీ బిజీగా గడుపు తున్నారు.

## మిమ్స్ మొయిన్ గేటు ఎదుర షాపుల తొలగింపునకు రంగం సిద్ధం..!



నెల్లిమర్ల, మే 27, మేజర్ న్యూస్: నెల్లిమర్ల పట్టణంలోని మిమ్స్ కళాశాల ప్రధాన గేటు వద్ద, ఆర్ అండ్ బి ప్రధాన రహదారి ఆనుకుని ఉన్న షాపులు తొలగింపునకు రంగం సిద్ధమైంది. ఇస్కాన్ సంస్థ, రామకృష్ణ మఠం, మిమ్స్ యాజమాన్యం సదరు షాపులలో గంజాయి విక్రయాలు జరుపుతున్నట్లు కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తక్షణమే షాపులను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఒక పక్క ధార్మిక సంస్థలు, మరొపక్క విద్యాసంస్థలు ఉన్నచోట సదరు షాపుల్లో గుట్కు చప్పుడు కాకుండా గంజాయి విక్రయాలు చేస్తున్నారని ఫిర్యాదులో పొందుపరిచారు. జెసి ఆదేశాల మేరకు రెవెన్యూ, ఆర్ అండ్ బి, నగరపంచాయతీ అధికారులు జాయింట్ తనిఖీలు చేసి షాపులు ఏర్పాటు చేసిన స్థలం ఆర్ అండ్ బి శాఖకు చెందినదిగా తేల్చారు. షాపులు తొలగింపునకు నగరపంచాయతీ టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసుశాఖకి బందోబస్తు నిమిత్తం లెటర్ కూడా పెట్టారు. మంగళవారం ఉదయం ఈ షాపులు తొలగించాల్సి ఉన్నా ఒక రాజకీయ రాజకీయ నేత ఒత్తిడితో వాయిదా పడినట్లు తెలుస్తోంది. షాపుల తొలగింపు మంగళవారం వాయిదా వేయండని సదరు నేత ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తోంది. షాపుల తొలగింపు రాజకీయ నేతల ఒత్తిడితో నిలుపుదల చేస్తారా.. లేకుంటే తొలగిస్తారన్నది వేచి చూడాలి. దీనిపై నెల్లిమర్ల నగరపంచాయతీ కమిషనర్ తారక్ నాథ్ ని వివరణ కోరగా షాపులు తొలగింపుపై కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన విషయం వాస్తవమేనని, మంగళవారం ఉదయం షాపులు తొలగించాల్సి ఉందని దీనికి సంబంధించి ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని చెప్పారు. అయితే ఒక్కరోజు షాపుల తొలగింపు నిలుపుదల చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని తెలిపారు. తదుపరి ఆదేశాల మేరకు షాపులను తొలగిస్తామని చెప్పారు.

## యోగాపై పెద్ద ఎత్తున

# మానవహారం



రామభద్రపురం, మే 27, మేజర్ న్యూస్: యోగాపై ప్రతీ ఒక్కరూ అవగాహన కల్పించుకొని ఆరోగ్యం మెరుగుపరచుకోవాలని ఎంపీడీవో రత్నం కోరారు. మంగళవారం స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో యోగా కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం బైపాస్ రోడ్డులో భారీ ఎత్తున మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక డాక్టర్ అశ్రిత, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ చౌక్కాపు శ్రీరాములు నాయుడు, జూనియర్ అసిస్టెంట్ చిట్టూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ ను అందజేసిన కలెక్టర్ విజయ క్రిష్ణన్



**పరవాడ, మే 27, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి మంజూరైన 4.65.లక్షల చెక్కును పరవాడ మండలం రావాడ గ్రామానికి చెందిన చుక్క లక్ష్మి కి మంగళవారం పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం తీరం వద్ద జరిగిన యోగాంధ్ర కార్యక్రమం అనంతరం స్టేజి వద్ద పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ లబ్ధిదారునికి అందజేశారు . ఈ కార్యక్రమంలో రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, ముత్యాలముపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి యోగాంధ్ర ప్రోటోకాల్ ఆసనాల శిక్షణ



**నక్కపల్లి, మే 27, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నక్కపల్లిలో మంగళవారం పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు యోగ ప్రోటోకాల్ వ్యసనాలపై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఎంపీడీవో సీతారామరాజు, తహసిల్దార్ నరసింహమూర్తి, ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ కే రఘు మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని తెలియజేశారు. నాలుగు రోజుల పాటు సాగే ఈ శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులంతా ఒక్కొక్కరు 50 మంది గ్రామాల్లో శిక్షణ ఇవ్వవలసి ఉంటుందన్నారు. యోగా గురువు దవరసింగి రాంబాబు, మాస్టర్ యోగా ట్రైనర్లు ఎన్ వీ ఎస్ ఆచార్యులు,సీ హెచ్ ప్రసాద్ ,ఆదిత్య రుత్విక్,అప్పలరాజు పలు ఆసనాలపై శిక్షణ ఇచ్చారు. రెండు విడతలుగా దాదాపు 130 మంది ఉద్యోగులకు ప్రోటోకాల్ యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. నాలుగు రోజులపాటు సాగే శిక్షణా కార్యక్రమానికి సచివాలయ ఉద్యోగుల సహా పలు విభాగాలకు చెందిన ఉద్యోగంతో హాజరుకావాలని ఎంపీడీవో ఆదేశించారు. ఎవరైనా గైర్హాజరయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తొలిరోజు కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎవరు రాకపోవడంతో ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నానని చెప్పారు.

## కడప మహానాడులో మునగపాక నాయకులు



**మునగపాక, మే 28, మేజర్‌న్యూస్:** కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు సభలో ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, మండల టిడిపి నాయకులు మల్ల వరహా నర్సింగరావు, సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, పల్లి రాజు, ఆడారి ఆనంద సన్యాసినాయుడు, కాండ్రేగుల పరదేశి రావు, దొడ్డి కృష్ణ, పెంటకోట శ్రీ రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా పని చేస్తే కుదరదు

### - ఎంపీడీవో సీతారామరాజు ఆగ్రహం



**నక్కపల్లి, మే 27, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులు నిర్లక్ష్యంగా పనిచేస్తే ఇబ్బందులు తప్పవని నక్కపల్లి ఎంపీడీవో డి సీతారామరాజు హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా కొందరు సచివాలయ ఉద్యోగులు ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మంగళవారం నక్కపల్లి మండలం సచివాలయం ఉద్యోగుల సమావేశంలో ఆయన మొక్కుబడిగా పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి నుంచి జిల్లా స్థాయి, వరకు కలెక్టర్ లు, ఉన్నతాధికారులు ,ప్రభుత్వం యోగేంద్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటే, సమావేశాలకు సమయానికి ఎందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇకపై ఉద్యోగులు సమయపాలన పాటించకపోయినా, సక్రమంగా బాధ్యతలు నిర్వహించకపోయినా చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇకపై యోగాంధ్ర కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు భాగస్వాములు కావాలని ఆదేశించారు. ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, అటువంటిదే వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని, చిత్తశుద్ధితో పనిచేయాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులపై ఉందని సూచించారు. బుధవారం ఉదయం 7:30 గంటల నుంచి జరిగే యోగాంధ్ర ప్రోటోకాల్ ఆసనాల శిక్షణా కార్యక్రమానికి ఇకపై ఎవరైనా డుమ్మా కొడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### 'మహా నటుడు' 'గొప్ప నాయకుడు'

## నందమూరి తారక రామారావు

**నర్సీపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** తెలుగు రాష్ట్రాలలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన యుగ పరుషుడు మహానటుడు మహానాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 28వ జన్మదినం. ప్రపంచవ్యాప్త ంగా ఆయన పుట్టినరోజును ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయిఅని. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలుగు




ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వీడియో రూపంలో మంగళవారం స్పందించిన ఆయన మాజీ ముఖ్యమంత్రి మహానటుడు ఎన్టీ రామారావు గురించి గొప్ప విషయాలు తెలియజేశారు. నందమూరి తారక రామారావు మాదిరి నటుడు దేశంలో లేరు అని అన్నారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సినిమాలు చేసిన మహానుభావుడు ఎన్టీఆర్. ఈతరం వారు ఆయన్ను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. మూడు పాత్రల్లో దాన వీర శూరకర్ణ ఒకేసారి నటించి అబ్బురపరిచిన మహానటుడు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నష్టపోతుందనే కారణంతో 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ఎండల్లో తిరిగి ప్రజలను కలసి కేవలం ఆరు నెలల్లో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన ఏకైక వ్యక్తి ఎన్టీ రామారావు అని ఆయన అన్నారు. అఖండ విజయాన్ని సాధించారు. ఆరంభంలో ఆయన పాలనపై విమర్శలు వచ్చినా, ప్రజల హితమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారు అని అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ రూ.2 కిలో బియ్యం పథకాన్ని అమలు చేసిన తొలి ముఖ్యమంత్రి రామారావు గారు. తండ్రి ఆస్తిలో మహిళలకు సమాన వాటా కల్పించిన మహొన్నత నాయకుడు. ఇళ్ల పట్టాలను మహిళల పేరుపై ఇవ్వాలన్న నిర్ణయం తీసుకున్నారు.యువతకు ప్రాధాన్యత ఇచ్చి, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి మార్గదర్శిగా నిలిచారు. వృద్ధులకు పింఛను పథకం, రైతుల వడ్డీ మాఫీ పథకాలు అమలు చేసి ఆదరించారు. మహిళల కోసం తిరుపతిలో పద్మావతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. కూడు - గుడ్డ - నీడ' కల్పించడమే తన పార్టీ నినాదమని అందుకే పార్టీ జెండా పై అజెండా అని స్పష్టం చేశారు. కార్మికులు, రైతుల సంక్షేమమే పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఏడాది మహానాడుకు స్పీకర్‌గా పాల్గొనలేని స్థితి ఉందని విచారం వ్యక్తం చేశారు. రాబోయే తరం తెలుగుదేశం పార్టీని మరింత బలంగా కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.

## శాఖ గ్రంథాలయంలో కందుకూరి వీరేశలింగం వర్ధంతి




**నర్సీపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** శాఖా గ్రంధాలయం, నర్సీపట్నం లో సమ్మర్ ఒరియంటేషన్ ప్రోగ్రామ్ . గ్రంధాలయధికారిణి దమయంతి ఆధ్వర్యంలో కందుకూరి. వేరేశలింగం గారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా వేరేశలింగం గారి చిత్రపటానికి . ప్రసాద్, భవాని లు పూలమాల వేసి నివాళులు అర్పించారు.. బాలికలకోసం పాఠశాలలు నిర్మించి చదువుకు ఎంతో ప్రోత్సహించారని రిసోర్స్ పర్సన్ .భవాని అన్నారు. ప్రసాద్ మాట్లాడుతు బడుగు బలహీన వర్గాలకోసం చేసిన సేవలను, రాసిన రచనలను విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థులకు ఆంగ్లంలో మే ఐ అనే పదం ఉపయోగించి తెలుగులో ప్రశ్నలకు ఆంగ్లంలో ఎలా చెప్పాలో ఉదాహరణలతో వివరించడమైనది. జీకే ప్రశ్నలు అడిగి వాటికీ సమాదానాలు రాబట్టారు. ప్రముఖ వ్యక్తులు, వారికున్నా బిరుదులు వివరించారు.నేటి కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి ప్రభాకర్ . విద్యార్థులు హాజరయ్యారు.

## ఉపాధి శ్రామికులు బిక్షాటన



**దేవరాపల్లి, మే 27, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలని శ్రామికులు భిక్షాటన కార్యాక్రమం చేపట్టారు. మంగళవారం దేవరాపల్లి, పెదనందిపల్లి, ఏ. కోత్తపల్లి శ్రీరాపురం గ్రామాల్లో ఉపాధి శ్రామికులతో పని ప్రదేశాల్లో సమావేశాలు ఎర్పాటు చేసిన అనంతరం ఏపీ వ్వవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న మట్లాడారు. ఉపాధి హామీ పథకం అమలు అస్తవ్యస్తంగా మారిందని దుయ్య బట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 27 లక్షల శ్రామికుల కుటుంబాలకు రూ.8500 కోట్ల మేర కూలీ డబ్బులు బకాయి లుండటంతో పేదలు ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పథకం కింద పని చేసే దాదాపు 15 వేల మంది ఉద్యోగులు,సిబ్బంది మూడు నెలలుగా వేతనాలు అందక విలవిల్లాడిపోతున్నారని తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు దొరకని ప్రస్తుత వేసవి రోజుల్లో ఉపాధి హామీ పథకం పై ఆధారపడి జీవించే పేదల పరిస్థితి దయ నీయంగా మారిందని అన్నారు. రాష్ట్ర స్థాయి కార్యాలయంలో పనిచేసే దాదాపు ఏడు వేల మంది వివిధ స్థాయిల ఉద్యోగుల వరకు ఫిబ్రవరి నెల నుండి వేతనం ఇప్పటి వరకు చెల్లించలేదని తెలిపారు. గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పథకం పనులను నిత్యం పర్యవేక్షించే ఫీల్డు అసిస్టెంట్లకు,రాష్ట్ర స్థాయి గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో పనిచేసే కొన్ని కేటగిరీల ఉద్యోగులు 8 వేల మందికి మార్చి నెల నుంచి వేతనం ఇవ్వలేదన్నారు. మొత్తంగా దాదాపుగా 15 వేల మందికి జీతాలు ఇవ్వక పోవడంతో వారి పరిస్థితి దయ నీయంగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలా అయితే బ్రతకాలనంటూ అడుక్కుతింటున్నారని తెలిపారు. ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితులు మునుపు ఎన్నడు లేవని, చేసిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలి డిమాండ్ చేసారు. ఈకార్యక్రమం లో అదిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గోన్నారు.

## దేవరాపల్లిలో యోగా ట్రైనర్లకు శిక్షణ



**దేవరాపల్లి, మే 27, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో మంగళవారం యోగాంధ్ర-2025లో భాగంగా యోగా ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐదు రోజులపాటు 200 మందికి యోగా ట్రైనర్లుగా శిక్షణ ఇచ్చి, సచివాలయ పరిధిలో ప్రజలకు యోగా ట్రైనర్లచే శిక్షణ నిర్వహిస్తామని ఎంపీడీవో ఎం.వి.సువర్ణరాజు తెలిపారు. వీరికి యోగాగురువు గెడ్డం నగేశ్, మాస్టర్ యోగ ట్రైనర్ రాధిక కామన్ యోగ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ ఇచ్చారు.

## ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి



**రావికమతం, మే 27, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో 35840 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలని లక్ష్యంగా తీసుకున్నామని జిల్లా ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం అధికారి కె చంద్రశేఖర్ దేవ్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు . అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత మూడు ఏళ్లుగా జిల్లాలో 35 వేల 840 పిల్లలకు ఎమ్మార్( అమ్మవారు, తట్టు ) టీకాలు వెయ్యలేదని గుర్తించమన్నారు. జిల్లాలో 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 9 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పరిధిలో టీకాలు వేయించుకొని వారి జాబితాను విడివిడిగా పంపే మన్నారు. వీరందరికీ ఈనెల 26 నుంచి 31 లోగా టీకాలు వేయాలని లక్ష్యంగా తీసుకున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ హెచ్ ఓ రాముడు, స్థానిక వైద్యాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు పాడి గేదె మృతి



**రావికమతం, మే 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో మంగళవారం ఉరుములు మెరుపులు తో కూడిన భారీ వర్షంతో పాటు పిడుగు పడింది. ఈ ప్రమాదంలో కంఠం రెడ్డి నాయుడుకు చెందిన పాడి గేదె మృతి చెందింది. వ్యవసాయ పాక లో మేత మేస్తున్న గేదెకి సమీపంలో పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతిచెందిదని కుటుంబ సభ్యులు తెలిపారు. అనుకోని ఉపద్రవంతో గేదె మరణించడంతో నాయుడు కుటుంబం విషాదంలో మునిగింది.

## మందులేని ఎయిడ్స్‌కు స్వీయ నియంత్రణ ఒకటే మార్గం



**రావికమతం, మే 27, మేజర్‌న్యూస్:** మందులేని ఎయిడ్స్ వ్యాధి కి స్వీయ నియంత్రణ ఒకటే మార్గమని ప్రదర్శించిన వీధి నాటకం పలువురిని ఆలోచింపజేసింది. మండలంలో కొత్తకోటలో మంగళవారం కళాంజలి కళా బృందం ఎయిడ్స్ వ్యాధి పై అవగాహనకు పద్యం, గానం, వచనం ద్వారా వీధి నాటిక ప్రదర్శించారు. అక్రమ లైంగిక కార్యకలాపాల వలన సంక్రమించే ఈ వ్యాధికి ఇంతవరకు మందులు కనుగొనలేదని వివరించారు. దీని నివారణకు స్వీయ నియంత్రణ ఒకటే మార్గమని వివరించారు. జీవిత భాగస్వామి తోనే లైంగిక కార్యకలాపాలలో పాల్గొనాలని హితవు పలికారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపారాదని కోరారు.

## యోగాలో సచివాలయ సిబ్బందికి శిక్షణ



**కశింకోట, మే 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కశింకోటలో నూకాంబిక ఫంక్షన్ హాల్ నందు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం సచివాలయం సిబ్బందికి యోగాలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు 154 మంది పాల్గొన్నారు.మండల ప్రత్యేక అధికారి సుభాషిని,జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వర రావు ,ఎంపీడీవో వివి రవికుమార్ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె.వి సురేష్ మండలంలో గల పిఈటి , పి డీలు పాల్గొన్నారు.

## అధ్వానంగా శివరంపురం రోడ్డు




**నందిగాం, మే 27, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం పెంటూరు నుండి శివరాంపురం గ్రామానికి వెళ్ళే రోడ్డు అద్వానంగా వుందని గ్రామస్తులు ,వాహన దారులు వాపోతున్నారు. రహదారి గోతులు మయం కావడం తో రాకపోకలు సాగించడానికి నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో ఎటువంటి ఇబ్బంది కలిగిన ప్రయాణం చేసే దానికి ఇబ్బందులు కి గురి అవుతున్నామని తెలియజేశారు తేలికపాటి వర్షాలకు కూడా గుంతల్లో నీరు చేరుతోందని అధికారులు తక్షణమే వీటిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.


### పలు వేషధారణలతో ఆకట్టుకుంటున్న

## కళాకారుడు మద్ది సుధాకర్ రావు

**- సినిమాలో నటించిన అనుభవం తోడై వేషధారణలు.**




**గుమ్మలక్ష్మీపురం, మే 27, మేజర్‌న్యూస్:** ఈయన స్వగ్రామం గుమ్మలక్ష్మీపురం. వృత్తిరీత్యా వ్యాపార రీత్యా కురుపాముల స్థిరపడిన వైనం. పలు వేషధారణతో ప్రతిరోజు ప్రజలను ఆకట్టుకుంటున్న వైనం ఇతనిది. ఎప్పుడు నవ్వుతూ నవ్విస్తూ ఉంటాడు ఈయన. వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్. ప్రవృత్తి రీత్యా గిఫ్ట్ ఆర్టికల్ షాపు తోపాటు పలు రకాల వ్యాపారాలు చేస్తుంటారు. ఈయన పేరు ఈ ప్రాంతంలో తెలియని వారు ఉండరు. ఈయనే మద్ది సుధాకర్ రావు. సుధాకర్ రావు గత ఏడాది సినిమాలో కూడా నటించి పలువురు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. చుట్టాలు బంధువులు పెళ్లిళ్లకు వెళ్తే ఈయన సందడే సందడి చేస్తుంటారు. కొండ దొర కోయదొర వేషాలు వేసి పెళ్లిళ్లలో బంధువులను నవ్విస్తూ జాతకాలు చెప్తుంటారు సుధాకర్ రావు. ఈయన వేషం కడితే ఎవరు పోల్చుకోలేని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అందుకేనేమో “జయమ్మ పంచాయితీ” అనే సినిమాలో పంచాయితీ సర్పంచ్ గా మంచి రోల్ వేసి పలువురిని ఆకట్టుకున్నారు. సుధాకర్ రావు భవిష్యత్తులో కూడా మరెన్నో మంచి సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంటారని కురుపాం నియోజకవర్గ ప్రజలు, మిత్రులు కింతలి వెంకట్రావు, పాలక దేవానంద్, బేత శశిభూషణరావు, ఎన్. ధర్మారావు, పైడా కొండలరావు లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మహానాడుకు మండల నేతలు



**కొత్తూరు, మే 27, మేజర్‌న్యూస్:** మహానాడు కు కొత్తూరు మండల నేతలు వెళ్లారు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, గోగు ల ప్రసాద నాయుడు, కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాసు నాయుడు,టోంపల తిరుపతిరావు, యల్ జనార్ధన రావు, సిహెచ్ రాము తదితరులు తరలి వెళ్లారు.

## 31న ఉచిత వైద్య శిబిరం

**ఆమదాలవలస, మే 27, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో గల మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మే 31వ తేదీన రాగోలు జేమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ మెండ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులచే సాధారణ, నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ శిబిరాలను రోగుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మహానాడులో నందిగాం నేతలు



**నందిగాం, మే 27, మేజర్‌న్యూస్:** కడప లో జరుగుతున్న తెలుగు దేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి నందిగాం మండల నాయకులు పోలాకి.చంద్రశేఖర్ , బాగది శేషు, శేఖర్, మదన్, నాని ,లీలకుమార్ ,బాలకృష్ణ,సంతబొమ్మాళిమండల నాయకులు ప్రగడ విశ్వేశ్వరరావు లబ్బ.శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

## సబ్సిడీపై వరి సాగుకు విత్తనాలు సిద్ధం



**కోటబొమ్మాళి, మే 27, మేజర్‌న్యూస్:** ఖరీఫులో వరి సాగు చేసుకొనే రైతులకు సంబందిత రైతు సేవా కేంద్రాలలో సబ్సిడీపై అందించేందుకు విత్తనాలు సిద్దంగా ఉన్నాయని విత్తనాలు కావలసిన వారు పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ యేడాది ఖరీఫులో మండలంనకు వరివిత్తనాలు రాయితీపై రైతులకు అందజేయుటకు 1230 క్వింటాలు ఇండెంట్ పెట్టడం జరిగిందని, అందులో భాగంగా స్వర్ణ, సాంబ, ఎంటీయు-1061, ఎంటీయు-1224, ఎంటీయు-1064, ఎంటీయు-1121 రకాల విత్తనాలు అన్ని రైతు సేవాకేంద్రాల్లో అందుబాటులో ఉంచటం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఐఐటి భువనేశ్వర్ బి.టెక్ ఓపెన్ హౌస్ షెడ్యూలు విడుదల

### -31న గీతం లో నిర్వహణ

**విశాఖపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ భువనేశ్వర్ (ఐఐటీ భువనేశ్వర్) బి.టెక్ విద్యార్థులు, వారి తల్లితండ్రులకు ఇంజనీరింగ్ విద్య పట్ల చక్కని అవగాహన కలిగించుటకు రెండు దశలుగా 2025 సంవత్సరానికి ఓపెన్ హౌస్ నిర్వహిస్తుందని ఐఐటి భువనేశ్వర్ ప్రతినిధి తెలిపారు. ఈ ఓపెన్ హౌస్ 2025 ఇతర ప్రాంతాల నుండి వచ్చే వారికి వసతి కల్పించే విధంగా హైబ్రీడ్ విధానంలో రెండు ప్రేదేశాలాలో నిర్వహిస్తున్నామన్నారు.బి.టెక్ ఇంజనీరింగ్ మొదటి సెషన్ ఈ నెల 31 శనివారం శివాజీ ఆడిటోరియం, గీతం యూనివర్సిటీ, విశాఖపట్నం వద్ద మ.గం.3.00 నుంచి సా.గం.5.00 వరకు జరుగుతామన్నారు. రెండవ సెషన్ ఐఐటీ భువనేశ్వర్ ప్రాంగణంలోని స్వంత ఆడిటోరియంలో 1 జూన్ 2025 ఆదివారం మ.గం.3.00 నుంచి సా.గం.5.00 వరకు నిర్వహించుటకు ఏర్పాటు చేసామన్నారు. బి.టెక్ విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు ఈ రెండు ప్రదేశాల వద్ద నిర్వహించు బి.టెక్ అవగాహన సదస్సులకు స్వయంగా లేదా ప్రత్యేక ఆన్ లైన్ మీటింగ్ లింక్ ద్వారా వర్చువల్ గా హాజరు కావచ్చును అని చెప్పారు.ఈ రెండు సదస్సులలో ఐఐటీ భువనేశ్వర్ ప్రాంగణంలోని ఇంజనీరింగ్ కోర్సులు పట్ల సమగ్రమైన అవగాహన మరియు వసతి సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాల గురించి వివరంగా తెలియచేస్తామన్నారు. ఈ సదస్సుకు హాజరైన విద్యార్థులు వారి తల్లితండ్రులు నేరుగా సంస్థ డైరక్టర్ మరియు అధ్యాపక బృందాలను కలుసుకుని ఇంజనీరింగ్ ఉదయ, వసతి సౌకర్యాలు, ప్రాంగణంలోని వాతావరణం, మొదలైన వాటికి సంబంధించిన తమ సందేహాలకు సమాధానాలు పొందవచ్చును అన్నారు. ఈ సదస్సు (సెషన్స్ ) నందు పాల్గొనుటకు రిజిస్ట్రేషన్ లింక్: https://forms.gle/upeEmuy6P3HnShsj6 ఆన్‌లైన్ మీటింగ్ లింక్: https://shorturl.at/h2iB0 ను సంప్రదించాలని సూచించారు.

## ఎంపీడీవో కార్యాలయంలో యోగ ఆంధ్ర

**మెలియాపుట్టి, మే 27, మేజర్‌న్యూస్:** యోగా ఆంధ్రా నేపథ్యంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలు మేరకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో పండా ఆధ్వర్యంలో యోగ ఆసనాలు అధికారులు వేశారు. యోగ ఆసనాలతో ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ప్రతిరోజు యోగ ఆసనాలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు, యోగా ఆసనాలు వేశారు.

## శాఖ గ్రంధాలయంలో విద్యార్థులకు కప్పగంతులు పోటీలు



**డుంబ్రిగుడ, మే 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లో శాఖ గ్రంధాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరం భాగంగా మంగళవారం గ్రంధాలయశాఖ అధికారిని సునీత శెట్టి, ఆధ్వర్యంలో విద్యార్థులకు కప్పగంతుల పోటీలు నిర్వహించారు. సమ్మర్ విజ్ఞాన శిబిరం భాగంగా నిర్వహిస్తున్న వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని గ్రంధాలయాధికారిని సునీత చెప్పారు. గ్రంధాలయశాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అన్వేషణ పాత్రికేయుడు మృతి..



**చింతపల్లి, మే 27, మేజర్‌న్యూస్:** చింతపల్లి పాత్రికేయు డు గుండు మళ్ళ యేసు రత్నం (58) గత కొద్దిరోజులు గా అనారోగ్యంతో బాధపడు తూ మంగళవారం చింతపల్లి ఏరియాఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందా రు .చింతపల్లిలో ప్రజాశక్తి, పాత్రి కేయుని గా సుదీర్ఘకాలం పని చేశారు. ప్రస్తుతం గత కొన్నేళ్లుగా అన్వేషణ పాత్రికే యునిగా కొన సాగు తున్నా రు. ఈ క్రమంలో గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురైన ఆయన వైద్య చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యం లో పరిస్థితి విషమించడంతో తోటి పాత్రికేయులు ఆయనను మంగళ వారం చింతపల్లి ఏరియా ఆసుపత్రి లో చేర్చా రు. అక్కడ చికిత్స పొందు తూ మెరుగైన వైద్యం నిమిత్తం నర్సీపట్నం తరలించేందుకు ప్రయ త్నిస్తున్న క్రమంలో ఆయ న తుది శ్వాస విడిచారు. ఏసు రత్నం పార్థివ దేహాన్ని తోటి పాత్రికేయులు అంతర్ల గ్రామాని కి తరలించారు. అనం తరం ఆయన స్వ గ్రామానికి తరలించి బుధవారం అంతిమ సంస్కారాలు నిర్వహించ నున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణం పట్ల చింతపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఏసురత్నం పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు మనో నిబ్బరం కలిగి ఉండాలని, ఆ కుటుంబానికి చింతపల్లి ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని తెలిపారు.

## శిశువులకు సకాలంలో వ్యాక్సినేషన్ అందించాలి



**చింతపల్లి, మే 27, మేజర్‌న్యూస్:** శిశువులకు సకాలంలో వ్యాక్సినేషన్ అందించడం వలన ప్రమాదకర మైన వ్యాధుల నుండి రక్షించవచ్చునని అల్లూరి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి మరియు ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి డాక్టర్ ఎం కిరణ్ కుమార్ అన్నారు. చింతపల్లి ప్రాంతీ య ఆసుపత్రిని మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శిశువుల ఆరోగ్యానికి వ్యాక్సి నేషన్ (టీకాలు) చాలా ముఖ్యమని, వ్యాక్సినేషన్ అందించడం ద్వారా శిశువులను ప్రమాదకరమైన వ్యాధుల నుండి రక్షించవచ్చు నన్నారు. కాబట్టి శిశువులకు వ్యాక్సినేషన్ ను సకాలంలో అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో సుఖప్ర సవం జరిపిన వెంటనే శిశువులకు విటమిన్ కే ,బి ,సి ,జి., హెపటైటిస్ బి టీకాలు స్టాఫ్ నర్స్ లేదా వైద్య సిబ్బంది ద్వారా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. వైద్య సిబ్బంది వ్యాక్సి నేషన్ గూర్చి శిశువుల తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రాంతీయ ఆసుపత్రుల్లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో జరుగుతున్న సుఖప్రసవాల గురించి, అప్పుడే పుట్టిన శిశువులకు అందిస్తున్న వ్యాక్సినేషన్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డుతో పాటు ఇతర వార్డులను, అందుబాటులో ఉన్న మందులను, రికార్డులను ఆయన పరిశీలించారు. జిల్లా కోఆర్డినేటర్ కె ప్రసన్న దత్త, ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ గంగమ్మ తల్లి జాతర



(గ్రామ దేవత ఘటాలను ఊరేగిస్తున్న భక్తులు)

**అరకులోయ, మే 27, మేజర్‌న్యూస్:** గ్రామ దేవత శ్రీ గంగమ్మ తల్లి జాతర మంగళవారం ముగిసింది.అరకులోయ మండలం,పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన ఎండపల్లివలస గ్రామంలో కొలువైన ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర మహెూత్సవాలు వైభవంగా జరిగాయి.మూడు రోజులపాటు జరిగిన జాతర కార్యక్రమంలో ఏజెన్సీ వాసులతో పాటు అంతర్ రాష్ట్రం ఒడిస్సా కు చెందిన వేలాదిమంది భక్తులు పాల్గొని శ్రీ గంగమ్మ తల్లిని భక్తి శ్రద్ధలతో కొలిచారు.జాతరను పురస్కరించుకొని చివరి రోజు భక్తజనం ఘటాలను ఊరేగించారు.ఈ ఘటాల ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా శనిఆది,సోమ వారాల్లో వరుసగా మూడు రోజులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. జాతరాలో ఎటువంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీ గంగమ్మ తల్లి ఆలయ కమిటీ,జాతర నిర్వహణ కమిటీలు సంయుక్తంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశాయి. దీంతో జాతరకు హాజరైన భక్తులతో పాటు గ్రామ దేవతను కొలిచిన భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు కలుగలేదు.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



**చింతపల్లి, మే 27, మేజర్‌న్యూస్:** త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తాజంగి సర్పంచ్ వంతల. మహేశ్వరి అన్నారు. పంచాయతీ పరిధిలోని రేగు బయలు గ్రామంలో పంచాయతీ వార్డు సభ్యుడు సుకూరు వీరన్న పడాల్, కూటమి నాయకులు సుకూరు మల్లేశ్వరరావు, దొంగబంటి పంతులుతో కలసి బోరు నిర్మాణాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నా మని, ఇందులో భాగంగానే రేగు బయలు గ్రామంలో బోరు నిర్మాణ పనులను వార్డు సభ్యులు గ్రామస్తులతో కలిసి ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.వైకాపా నాయకుడు వంతల బాబురావు, గ్రామస్థులు. కిల్లో సన్యాసిరావు. వంతల డోంబు, మట్టం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గుళ్ళపల్లి దత్తాత్రేయ ఘనపాఠీ వారి ఆధ్వర్యంలో దినత్రయ పారాయణం



**విశాఖపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** తేది 25.05.2025 ఆదివారం నుండి 27.05.2025 మంగళవారం వరకు శ్రీ కోదండరామ అలియాస్ సీతరామస్వామి దేవస్థానం, చెంగల్రావుపేట, శ్రీ కనక మహాలక్ష్మి ఆలయం ఎదురుగా జరపబడును. టి.టి.డి స్కీమ్ వేద పండితులుకు ఆహ్వానం తిరుమల తిరుపతి దేవస్థానములు, వేదశాస్త్రాభివృద్ధికి ప్రపంచములోనే అగ్రగణ్యమైన సేవ చేస్తున్నది. ప్రతి మాసం 3 రోజులు ఆయా ప్రాంతములలోని వేదపండితులచే వేదపారాయణ చేయిస్తు ప్రపంచములో దుర్భిక్ష్యం లేకుండా ప్రజలందరూ సుఖసంతోషములతో ఉండాలనే గొప్ప ప్రయత్నం చేస్తున్నది. భక్తులందరూ విచ్చేసి వేద శ్రవణం చేసి వేదాశీర్వచనం పొంది. శ్రీ శ్రీనివాస కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

## డిప్యూటీ సీఎం దృష్టికి గిరిజన సమస్యలు



మెలియాపుట్టి, మే 27, మేజర్‌న్యూస్: మెలియాపుట్టి మండలం కేరసింగి,గూడ గ్రామాల్లో పాతపట్నం నియోజకవర్గం జనసేన నాయకురాలు కోరికాన భవాని మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె గిరిజనులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేరసింగి గ్రామానికి అసంపూర్తిగా వదిలివేసిన సిమెంట్ రోడ్ల పనులు పూర్తి చేయాలని కోరారు. గిరిజన గ్రామాలలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని తెలిపారు. పాఠశాలకు భవనం మంజూరు చేయాలన్నారు.త్రాగునీటి బావికి ప్లాట్ఫారం పూర్తిగా పాడైపోయిందని, ప్లాట్ ఫారం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన గ్రామాలకు త్రాగునీరు ,రహదారులు, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఆమె మాట్లాడుతూ తప్పకుండా సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలకు పరిష్కారం చూపుతామని ఆమె గిరిజనులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు ,చందనగిరి రాజు, చందనగిరి కళ్యాణ్, విజయ్ కుమార్,సత్యనారాయణ రోత్, మధుసూదనరావు ,నక్క క్రాంతి కుమార్, వినోద్ కుమార్ తలగపు నవీన్ ,పిట్ట చంద్రశేఖర్,గుమ్మడి హరికృష్ణ,తదితరుల పాల్గొన్నారు.

## మే 29 నుంచి వికసిత్ కృషి సంకల్ప అభియాన్ యాత్రలు



శ్రీకాకుళం, మే 27, మేజర్‌న్యూస్: మే 29 నుంచి జూన్ 12 వరకు దేశవ్యాప్తంగా ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాలు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ యాత్రలు నిర్వహించనున్నట్లు కృషి విజ్ఞాన కేంద్ర, ఆమదాలవలస, సమన్వయకర్త డాక్టర్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఒకార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు మూడు గ్రామాల్లో యాత్ర ఉంటుందన్నారు. యాత్రల్లో రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయాదికారులు ముఖాముఖి, ఖరీఫ్ సీజన్లో అనువైన పంటలు, అధిక దిగుబడినిచ్చే రకాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కేవికే శాస్త్రవేత్తలు, పరిశోధనా స్థానాల నుంచి వచ్చే శాస్త్రవేత్తలు, భారతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు నేరుగా రైతులతో వివిధ పంటలలో కొత్తరకం వంగడాలు, వ్యవసాయ యాత్రీకరణ, సాంకేతికతలపై చర్చ, వ్యవసాయంతో పాటు ఇతర రంగాలైన పశుసంపద, విలువ ఆధారిత ఉత్పత్తులు, సేంద్రీయ వ్యవసాయం, కేంద్ర, రాష్ట్ర పదకాలు మొదలగు అంశాల మీద కూడా చర్చ, సందర్శనలు చేపడతామని వివరించారు. వివిధ పంటలను సందర్శించి చీడపీడలను, ఇతర సమస్యలను గుర్తించి నివారణా మార్గాలను సూచించడం జరుగుతుందన్నారు. కొత్త సమస్యలకు పరిశోధన చేపట్టడానికి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం ద్వారా 2 వేల మంది శాస్త్రవేత్తల బృందాలు 1.5 కోట్ల మంది రైతులను ప్రత్యక్షంగా చేరుకోనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనాలని కోరారు.

## డచ్ బిల్డింగ్‌లో యోగా ధ్యానం



శ్రీకాకుళం, మే 27, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'యోగాంధ్ర-2025' కింద శ్రీకాకుళం జిల్లాలో యోగా శిబిరం చారిత్రక డచ్ బిల్డింగ్ ప్రాంగణంలో వైభవంగా జరిగింది. చారిత్రాత్మక నగరమైన శ్రీకాకుళం, కళింగులు, విజయనగర సామ్రాజ్యాల వారసత్వంతో కూడిన గొప్ప సాంస్కృతిక కేంద్రంగా పేరుగాంచింది. పురాతన దేవాలయాలు, సంప్రదాయ కళారూపాలు, దసరా వంటి పండుగలతో ఇక్కడి జీవితం ఉత్సాహంగా సాగుతుంది. వ్యవసాయం, తీరప్రాంత సౌందర్యం తో పాటు మతపరమైన సంప్రదాయాల సమ్మేళనం ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా చేస్తుంది. 17-18వ శతాబ్దాలలో డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ వాణిజ్యానికి శ్రీకాకుళాన్ని కేంద్రంగా ఎంచుకుని నిర్మించిన డచ్ భవనం, యూరోపియన్-స్థానిక నిర్మాణ శైలుల మేళవింపుతో ఈ ప్రాంతంలో వాణిజ్య సంబంధాలు, వలస ప్రభావాన్ని గుర్తుచేస్తూ సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనంగా నిలిచింది. అలాంటి చోట ఈ యోగా శిబిరం నిర్వహించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వెయ్యిమంది పాల్గొన్న ఈ మహా శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సారథ్యంలో అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. పది బ్లాకుల్లో శిబిరం - డెమో సెషన్ ఆకట్టుకున్నది వెయ్యిమంది హాజరయ్యేలా శిబిరాన్ని పది భాగాలుగా విభజించారు. ప్రతి బ్లాక్‌కు ఎదురుగా ఒక యోగా నిపుణుడు ప్రదర్శనలు ఇచ్చారు. ప్రధాన వేదికపై నైపుణ్యం కలిగిన యోగా గురువు ఆధ్వర్యంలో ప్రత్యేక డెమో సెషన్ నిర్వహించబడింది. మొత్తం 38 నుంచి 45 మంది యోగా ఇన్స్ట్రక్టర్లు శిబిరాన్ని విజయవంతంగా నడిపించారు. చారిత్రక ప్రాధాన్యతకు న్యాయం - ఫ్లెక్సీలు, బ్యానర్లతో అలంకరణ డచ్ బిల్డింగ్‌కి చారిత్రక ప్రాముఖ్యత ఉన్న నేపథ్యంలో ప్రాంగణాన్ని ఫ్లెక్సీలు, బ్యానర్లతో అలంకరించారు. తాగునీరు, అల్పాహారం, శానిటేషన్ వంటి సదుపాయాలు మున్సిపాలిటీ సమకూర్చింది. ప్రతి శాఖ నుంచి 100 మందికి పైగా హాజరు మున్సిపల్, ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖలతో పాటు ప్రభుత్వ విభాగాల నుంచి వందలాది మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం పిలుపుమేరకు పెద్ద ఎత్తున ప్రజలు కూడా కార్యక్రమానికి తరలివచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఆయుష్ కోఆర్డినేటర్ డాక్టర్ జగదీష్, సెట్ శ్రీ సీఈవో ప్రసాదరావు, జిల్లా టూరిజం అధికారి నారాయణరావు, డిఎంహెచ్వో అనిత, ఐసిడిఎస్ పిడి శాంతి శ్రీ, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, డి ఎస్ డి ఓ శ్రీధర్, పతంజలి యోగ ప్రతినిధి డి.చిన్నబాబు, మున్సిపల్ కమిషనర్ బివిడి ప్రసాద రావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నటుకుల మోహన్, పి రవికుమార్, డాక్టర్ రవి కుమార్, నూక సన్యాసిరావు, వైద్య అధికారి, సీతారాజు , కాంపౌండర్ జె చంద్రశేఖర రావు, యోగా గురువులు పి మురళి, తంగి స్వాతి, కల్పన, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి సందీప్, ఏ గాయత్రి, కే మురళీకృష్ణ పలు సంస్థల నుంచి యోగ శిక్షకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమానికి హాజరైన బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, మే 27, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కడపలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 43వ మహానాడు కార్యక్రమానికి మొదటి రోజు పార్లమెంటరీ పార్టీ ఏర్పాటు చేసిన శిబిరంలో నమోదు. సంతకం చేసి సభకు హాజరైన నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి, జలుమూరు మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బగ్గు సుగుణమ్మ నియోజకవర్గ సమన్వయ కర్త అర్చన నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు.

## త్రాగునీరు వృధా.. ప్రజల వ్యధ.



జలుమూరు, మే 27, మేజర్‌న్యూస్: జలుమూరు మండలం తిమడాం గ్రామం వద్ద ఉన్న కాలువ వంతెన క్రింద భాగంలో త్రాగునీటి పైప్లైన్ నుండి నీరు వృధాగా పోతుంది. దీంతో పరిసర గ్రామాలైన సవిరిగాం అల్లాడపేట ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మండుతున్న వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి కష్టాలు తప్పడం లేదు. త్రాగేందుకు గుక్కడు నీరు లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి పైప్ లైన్ మరమ్మతులు నిర్వహించాలని, స్థానిక గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహానాడులో టిడిపి నాయకులు



ఆమదాలవలస, మే 27, మేజర్‌న్యూస్: కడపలో నిర్వహిస్తున్న మహానాడులో మొదటిరోజు మంగళవారం ఆమదాలవలసకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.ఆమదాలవలసకు చెందిన రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, ఎంపీటీసీ అన్నెపు భాస్కరరావు, టిడిపి నాయకుడు బొడ్డేపల్లి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. టిడిపి కార్యకర్తలకు నాయకత్వం అండగా ఉంటుందని తెలియజేసే ఈ మహానాడుకు నియోజకవర్గం నుంచి కార్యకర్తలు, నాయకులు పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు.

## మహానాడు కు కొత్తూరు నేతలు



కొత్తూరు, మే 27, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారం లోనికి వచ్చిన తర్వాత కడపలో పార్టీ అధిష్టానం నిర్వహిస్తున్న మహానాడు, కొత్తూరు నేతలు భారీ ఎత్తున తరలివెళ్లారు.మహానాడు ప్రాంగణంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తితో మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు , కోయిలా పు సంజీవరావు, తొత్తడి పోలీనాయుడు, సిర్సువాడ సర్పంచ్ పోలీనాయుడు,కలశారు. కొద్దిసేపు పార్టీ కార్యకలాపాలపై మాట్లాడుకొన్నట్లు ఫోన్ ద్వారా తెలిపారు.

## మిగతా పని దినాలు ఎక్కడ?

**- 6 రోజులు ఉపాధి పనికి వెళ్ళినా..3, 4 రోజులు మస్టర్**

**- ఏవో ఏపీవోకు ఫిర్యాదు**




**కోటబొమ్మాళి, మే 27, మేజర్‌న్యూస్:** జాతీయ ఉపాధిహామీ పథకంలో ఆదివారం తప్ప మిగిలిన అన్ని రోజులు తోటి వేతనదారులతో పని చేస్తున్నా సంబందిత ఫీల్డ్ అసిస్టెంట్ ఎం. మల్లేష్ వారానికి మూడు,నాలుగు రోజులు మాత్రమే మస్టర్ వేస్తున్నాడని, మిగతా పని దినాలు ఎక్కడికి వెళ్తున్నాయని మండలం పాకివలస గ్రామానికి చెందిన వేతన దారుడు దండాసి సింహాచలం మంగళవారం మండల పరిషత్ ఏవో మంగరాణి, ఉపాధిహామీ ఏపీవో జి. హరిప్రసాద్‌లకు పిర్యాదు చేశారు. నేను నా భార్య ధనలక్ష్మిలు గ్రామంలో ఉపాధి పనులు నిర్వహించినప్పటి నుంచి ప్రతీ రోజు ఉపాధి పనులకు తోటి వేతన దారులతో వెళుతున్నామని అయితే ఫీల్డ్ అసిస్టెంట్ మాత్రం వారానికి రెండుమూడు రోజులు మాత్రమే మస్టర్‌లో నమోదు చేసి మిగిలిన రోజులు వేయటం లేదని, ఈ విషయం పీల్ట్ అసిస్టెంట్‌కు అడిగితే పట్టించుకోవడం లేదని దీంతో వారానికి 6 రోజులు పనికి వెళ్ళితే 3 రోజులే నమోదు అవుతుందని వారు పిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మా గ్రామంలో పనులు పరిశీలించి, మస్టర్ నమో దు పై విచారణ జరిపి మా కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.

## పశువులకు గొంతువాపు నివారణ టీకాలు తప్పని సరిగా వేయాలి

**: పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్**



**కోటబొమ్మాళి, మే 27, మేజర్‌న్యూస్:** ప్రతీ పాడి రైతు తమ పశువులకు ఉచిత గొంతువాపు నివారణ టీకాలు తప్పని సరిగా వేయించుకోవాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోగల కురుడు చరకయ్యపేట గ్రామాల్లో 178 పశువులకు మంగళవారం ఉచిత గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఈ టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయడం జరుగుతున్నది కావున రైతులందరూ పశు వైద్య సిబ్బందికి సహకరించి .తమ యొక్క పశువులకు టీకాలు వేసుకునే బాధ్యతను తీసుకొని సరైన కాలంలో సక్రమంగా వేయించుకోవాలని వ్యాధులు రాకుండా నివారించుకుంటారని ఆయన కోరారు. ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తుంటాయి. ఎక్కువగా మూడు మాసాల నుంచి ఏడు మాసాలు దూడలు ఈ వ్యాధి బారిన పడి 90శాతం దూడలు మృతిచెందుతాయి. ఈ వ్యాధి సోకిన పశువులు మేత ఆపడం, లేవలేకపోవడం ఎక్కువగా వెనుక కాళ్ల కండరాలలో గాలి చేరి, కణజాలము కుళ్లుతుంది. దీనివలన అధికంగా 104-105 డిగ్రీల జ్వరం వచ్చి చనిపోతుంటాయి. కావున పాడిరైతులు తమ పశువులను ఈ ఉచిత టీకాలు వేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కె.ముకుందరావు, శాంతరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోలమ్మ జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**పలాస, మే 27, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కాశీబుగ్గ పెంట వీధిలో వెలసియున్న గ్రామ దేవత, భక్తుల ఇలవేల్పు శ్రీ పెంట పోలమ్మ అమ్మ వారి జాతర మహోత్సవాలను జూన్ 6 నుండి10 వరకు ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు అందరూ సహకారం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు పెంట సంజీత్ కుమార్,శేలం రూప్ సుందర్, విజయ్, ఉమాకాంత్, శివ,రాజేందర్,కామేష్ లు కోరారు. ఆదివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పదో వార్డ్ లో ఉన్న పెంట పోలమ్మ అమ్మవారి ఆలయంలో అన్ని వీధులకు సంబంధించి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులు పాటు జరిగే అమ్మవారి జాతర సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి రోజు 6న అమ్మ వారికి మంగళ స్నానం,సాంస్కృతిక కార్యక్రమాలు,7న సహస్ర కుంకుమార్చన,8న ఆదివారం ఉదయం ముగ్రాటలు, సర్వ దర్శనం,9న మహా దీపార్చన,చివరి రోజు 10న మహిళలచే ఘటోత్సవ ఊరేగింపు, డప్పులు, వేషాలు,మంగళ మేళం,తప్పెట గుళ్ళు, కాళికా వేషాలు ప్రదర్శిస్తారని తెలిపారు.ఐదు రోజులు పాటు రాత్రి సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని,అదే విధంగా అన్ని వీధులలో రోజూ పగటి వేషాలు, రాత్రి స్టేజి ప్రోగ్రాం లు,లక్కీ డ్రాలు కూడా ఉంటాయన్నారు.పలాస కాశీబుగ్గ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి గ్రామ దేవతను దర్శించుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా జాతరకు సంబంధించి కరపత్రాలు విడుదల చేసారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోతనపల్లి హరి,పూర్ణ,నేతాజీ, అనిల్, సుధాకర్, కన్నా విశ్వనాథం, ప్రసాద్, సాయి, ప్రసన్న, అజయ్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిలక్ నగర్ రహదారిని పూర్తి చేయాలి



**పలాస, మే 27, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి 18వ వార్డులో గల తిలక్ నగర్ ఐటిఐ ప్రాంతంలో వెనుక వీధిలో ఉన్న రహదారిని పూర్తి చేయాలని ఆ వార్డ్ ఇంచార్జ్ హనుమంతు మురళీమోహన్ కోరారు.ఈ మేరకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కమిషనర్ నడిపేన రామారావు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు బాధలు వర్ణనాతీతమని, సరైన రహదారి సౌకర్యం లేక అనేక బాధలు పడుతున్నారన్నారు.రహదారి నిర్మాణంకై తన కృషి మేరకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష చొరవతో ఆ వీధిలో సిమెంటు రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ వీధిలో 82 మీటర్ల వరకు రోడ్డు వేసినప్పటికీ మరో 25 మీటర్ల రోడ్డు అసంపూర్తిగా నిలిచిపోవడంతో అక్కడున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.అసంపూర్తిగా ఉన్న రోడ్డుని పూర్తి స్థాయిలో నిర్మించి సమస్యను పరిష్కరించడానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.వార్డు ఇంచార్జిగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని పలాస ఎమ్మెల్యే శిరీష సహకారం పూర్తిగా అందిస్తున్నారని ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో పేరాడ మన్మధరావు,బలివాడ రవికుమార్, సిగిలిపల్లి వివేక్, పైల రమణారావు, కూటమి నేతలు లక్కోజు ధర్మారావు, మూల కామేశ్వరరావు, వీరఘట్టం వెంకట్రావు తదితరులు ఉన్నారు.

## సుందర మల్లికార్జున స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవం



**నరసన్నపేట, మే 27, మేజర్‌న్యూస్: నరసన్నపేట** మండలం రెడ్డికిపేట వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ భవానీ సమేత సుందర మల్లికార్జున స్వామి, నవగ్రహ, అభయాంజనేయ విగ్రహ, యంత్ర,శిఖర, ప్రతిష్ట మహోత్సవాలు జూన్ 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించింది. 5వ తేదీ గురువారం ఉదయం ఏడు గంటల 46 నిమిషాలకు స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలియజేశారు. మంగళవారం ఆహ్వాన పత్రికను విడుదల చేసిన సభ్యులు మాట్లాడుతూ వందల ఏళ్ల నాటి చరిత్ర కలిగిన శ్రీరాంపాడు యాత్ర అలాహాలయేశ్వర స్వామి దేవాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో, దాతల సహకారంతో సుమారు 80 లక్షల రూపాయలు సేకరించి ఆలయ పునర్నిర్మాణాన్ని నిర్వహించినట్లు, ఉత్తరాంధ్ర జిల్లాలలోనే లేనివిధంగా ఆలయ నిర్మాణం నిర్వహించి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని సత్యవరం వేద పండితులు ఆధ్వర్యంలో 5వ తేదీ గురువారం నిర్వహిస్తామని, అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు, భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వివిధ రకాల పూజా కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, దాతలు, పెద్దలు, ప్రజలు, పూజా కార్యక్రమాలకు అన్నదాన కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## శిష్టకరణ కులస్తులకు శిష్ట రత్న అవార్డులు

**నరసన్నపేట, మే 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా సృష్టికర్త సేవా సంఘం ఆధ్వర్యంలో 2023 24 విద్యా సంవత్సరానికి గాను శిష్ట రత్న పేరిట పేరిట అవార్డులు ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించుటకు జిల్లా శిష్టకరణ సేవా సంఘం నిర్ణయించినట్లు అధ్యక్షులు డబ్బీరు శ్రీనివాసరావు, సదాశివుని కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లా వాస్తవ్యులై ఉండి శిష్టకరణ కులానికి చెందిన విద్యార్థులు మాత్రమే ఈ అవార్డులకు అర్హులని అన్నారు. ఐఐటి జేఈఈ మెయిన్స్ ద్వారా ఐఐటి ప్రఖ్యాత ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశ పొందిన విద్యార్థులు, ఏపీ ఎంసెట్ టీఎస్ ఎంసెట్ లో 200 ర్యాంకు లోపు సాధించినవారు, నీట్ 2024 పరీక్ష ద్వారా మెడికల్ సీట్స్ సంపాదించిన విద్యార్థులు అర్హులుగా పేర్కొన్నారు. పై అర్హతలు గల వారు జూన్ 4వ తేదీలోపు 9848254247 నెంబర్ కు వాట్సప్ ద్వారా ర్యాంక్ కార్డ్, అడ్మిషన్ లెటర్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నెంబర్, ఆధార్ కార్డు, తల్లిదండ్రుల పేర్లు వివరాలు తెలియజేయాలని సూచించారు.

## యోగా తప్పనిసరి కావాలి : ఎంపీడీవో అప్పలనాయుడు



**జలుమూరు, మే 27, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం తోపాటు ఆయా సచివాలయ పరిధిలో కూడా ప్రభుత్వ ఆదేశాల మేరకు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీవో కే అప్పలనాయుడు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఏదో ఒక సమయంలో కనీసం ఒక గంట పాటు యోగ నిర్వహించాలని, స్థానిక గ్రామస్తులను కూడా భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మంగళవారం నుంచి యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జే రామారావు, సిబ్బంది, ఈవోపీఆర్డి ఉమామహేశ్వరరావు, అధికారులు, పాల్గొన్నారు.